ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -338 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 4 నవంబర్ 2025



చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

పులువురికి తీవ్ర గాయాలు

క్షతగ్రానలు ఆస్పత్రికి తరలింపు

మృతుల సంఖ్య పెరిగే అవకాశం



# దూసుకొచ్చిన మృత్యువు

## 20 మంది మృతి

### ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్





**రంగారెడ్డి, /నవంబర్ 3ఆంధ్ర ప్రగతి** రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు.

మిగతా 2లో.



# ప్రధాని దిగ్భ్రాంతి..

- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ప్రకటన
- ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున పరిహారం
- గాయపడిన వారికి రూ. 50 వేల ఆర్థిక సాయం
- చేవెళ్ల బస్సు ప్రమాదంపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- తనను తీవ్రంగా కలచివేసిందన్న ఏపీ ముఖ్యమంత్రి



2లో.

# లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీ

పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు

ఏపిలో 20వేల కోట్ల పెట్టుబడులకు హిందూజా గ్రూపు అంగీకారం



అమరావతి,**నవంబర్ 3ఆంధ్ర ప్రగతి** లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీగా గడిపారు. పలువురు పారిశ్రామికవేత్తలతో వరుసగా భేటీలు అయ్యారు. ఏపీకి పెట్టుబడులు ఆహ్వానించేందుకు లండన్ పారిశ్రామికవేత్తల తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరుసగా సమావేశాలు నిర్వహించారు.మిగతాది 2లో...

# పరిశోధనలే దేశ భవిష్యత్తు

### లక్ష కోట్ల నిధిని ప్రారంభించిన ప్రధాని మోదీ



- భారత్ మండపంలో ఎస్టిక్ 2025 సదస్సును ప్రారంభించిన ప్రధాని మోదీ
- మహిళల క్రికెట్ జట్టు, ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని అభినందనలు
- ప్రైవేటు రంగంలోనూ పరిశోధనలను ప్రోత్సహిస్తామన్న మోదీ
- మూడు రోజుల పాటు కొనసాగనున్న సైన్స్ అండ్ టెక్నాలజీ సదస్సు

**నవంబర్ 3ఆంధ్ర ప్రగతి** దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాలకు భారీ ప్రోత్సాహం అందిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ కీలక ముందడుగు వేశారు. సోమవారం ఢిల్లీలోని భారత్ మండపంలో 'ఎమర్జింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ కాంక్లేవ్ (ఎస్టిక్) 2025'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ శాస్త్ర, సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేసే లక్ష్యంతో రూ. లక్ష కోట్ల 'పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల (%=఑×%) పథకం' నిధిని కూడా ఆయన జాతికి అంకితం చేశారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... తొలుత భారత మహిళల క్రికెట్ జట్టు సాధించిన చారిత్రక విజయం గురించి ప్రస్తావించారు. వారి అద్భుత ప్రదర్శనకు దేశం గర్విస్తోందని, యావత్ జట్టుకు తన అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. మిగతాది 2లో...

# బాధితులను ఆదుకోవాలి

ఘోర బస్సు ప్రమాదంపై కేసీఆర్, కేటీఆర్ స్పందన

ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొని 19 మంది మృతి

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కేసీఆర్, కేటీఆర్

బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్



చేవెళ్ల **/నవంబర్ 3ఆంధ్ర ప్రగతి** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు మృతి చెందడం పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై కేసీఆర్ స్పందిస్తూ... ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారుమిగతాది 2లో...

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో

# రాజకీయం తగదు

- టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్న రేవంత్ రెడ్డి
- టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు పూర్తి చేయడం కష్టంగా మారిందని వ్యాఖ్య
- బీఆర్ఎస్ హయాంలో 10 కిలోమీటర్లు కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శ



2లో.

# జోగి బ్రదర్స్ నెల్లూరు జైలుకు తరలింపు

భారీబందోబస్తు మధ్య తరలించిన పోలీసులు



అమరావతి,**నవంబర్ 3ఆంధ్ర ప్రగతి** కల్తీ మద్యం కేసులో అరెస్ట్ అయిన మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన బ్రదర్ రామును నెల్లూరు సెంట్రల్ జైలుకు పోలీసులు సోమవారం తరలించారు. తెల్లవారుజామున న్యాయాధికారి రిమాండ్ విధించిన అనంతరం జోగి రమేశ్ ఆయన సోదరుడు రామును విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.మిగతాది 2లో...

# ఏపీకి పెట్టుబడుల జాతర...

రూ.9.8 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలకు రంగం సిద్ధం: మంత్రి నారా లోకేశ

విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు

రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా 410 ఒప్పందాలు

రాష్ట్రంలో 7.5 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వ అంచనా

ఇది ప్రజలు, ప్రభుత్వం, పరిశ్రమల మధ్య త్రైపాక్షిక భాగస్వామ్యం అన్న లోకేశ్

సదస్సుకు హాజరుకానున్న కేంద్ర మంత్రులు, 45 దేశాల ప్రతినిధులు



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పరిశోధనలే దేశ భవిష్యత్తు..

(మొదటి పేజీ తరువాయి)

అలాగే, నిన్న ఇస్రో ప్రయోగించిన జీశాట్-7ఆర్ కమ్యూనికేషన్ ఉపగ్రహం విజయవంతం కావడంపై శాస్త్రవేత్తలను అభినందించారు.దేశంలో పరిశోధన, అభివృద్ధికి కొత్త అవకాశాలు కల్పించేందుకే రూ. లక్ష కోట్ల ఆర్‌డీఐ ఫండ్‌ను ప్రారంభించామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఆధునిక ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించేందుకు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ రీసెర్చ్'కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం ఇప్పటికే ఆర్థిక నియమాలు, సేకరణ విధానాల్లో సంస్కరణలు తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రధాని మోదీ దార్శనికత వల్లే శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రోత్సాహం లభిస్తోందన్నారు. దశాబ్దాలుగా ప్రతిభ ఉన్నప్పటికీ మన శాస్త్రవేత్తలకు సరైన సౌకర్యాలు లేవని, కానీ మోదీ నాయకత్వంలో ఇప్పుడు వికసిత్ భారత్ దిశగా పయనిస్తున్నామని చెప్పారు. స్టార్టప్‌లు, గగన్‌యాన్, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో సాధించిన ప్రగతితో భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.నవంబర్ 3 నుంచి 5 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ 'ఎస్టిక్ 2025' సదస్సులో విద్యాసంస్థలు, పరిశోధన కేంద్రాలు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగాల నుంచి 3,000 మందికి పైగా ప్రతినిధులు, నోబెల్ గ్రహీతలు, శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత సహా 11 కీలక అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. యువ ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, పరిశోధకులను పరిశ్రమలతో అనుసంధానం చేయడానికి, వారి ఆలోచనలకు సరైన వేదికను అందించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటనలో పేర్కొంది.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో రాజకీయం తగదు

- టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్న రేవంత్ రెడ్డి
- టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు పూర్తి చేయడం కష్టంగా మారిందని వ్యాఖ్య
- బీఆర్ఎస్ హయాంలో 10 కిలోమీటర్లు కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శ



నాగర్ కర్నూలు/**నవంబర్ 3ఆంధ్ర ప్రగతి**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేయడం సరికాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా మన్నెవారిపల్లెలో పర్యటించిన ముఖ్యమంత్రి, హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న హెలికాప్టర్, ఆధునాతన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అన్నారు.టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని అన్నారు. ఈ పనులపై రాజకీయం చేయవద్దని కోరారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని అన్నారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు పనుల అంచనా విలువ రూ. 1,986 కోట్లు అని, రెండు దశాబ్దాల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడే నాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయిందని చెప్పారు.

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తొమ్మిదన్నరేళ్లలో 10 కిలోమీటర్ల టన్నెల్ కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. పెద్దగా కమీషన్లు రావని ఈ టన్నెల్‌ను పక్కకు పెట్టారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ అప్పుడు చూస్తూ ఊరుకున్నారని ఆరోపించారు. రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీరు అందేదని చెప్పారు. కృష్ణానది మీద చెపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.

బీఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు రూ. 1.86 లక్షల కోట్లు చెల్లించారని, ఆ మొత్తంలో కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ. 1.06 లక్షల కోట్లు చెల్లించారని రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ప్రాజెక్టులు నిర్మిస్తే, కేసీఆర్ మాత్రం ఏమీ నిర్మించలేకపోయారని మండిపడ్డారు.

# దూసుకొచ్చిన మృత్యువు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్‌లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

### అతివేగం ప్రమాదాలకు కారణం అవుతోంది

**స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి**

**అధికారులతో సమీక్షించిన మత్రి పొన్నం**

చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, దస్తును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# బాధితులను ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన తీరు కలచివేసిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందడం, అనేక మంది గాయపడటం పట్ల సంతాపం ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని, బాధితుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రధాని దిగ్భ్రాంతి..

- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ప్రకటన
- తనను తీవ్రంగా కలచివేసిందన్న ఏపీ ముఖ్యమంత్రి

**నవంబర్ 3ఆంధ్ర ప్రగతి**

రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సు, కంకర లారీ ఢీకొన్న ఘటనలో 19 మంది ప్రయాణికులు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కంకర లోడుతో వెళుతున్న లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ఘోర దుర్ఘటన జరిగింది.ఈ ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. అదేవిధంగా గాయపడిన వారికి రూ. 50 వేల పరిహారం అందిస్తామని వెల్లడించారు. ప్రమాద వార్త తెలియగానే స్థానిక అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

**చంద్రబాబు దిగ్భ్రాంతి:** చేవెళ్లలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 19 మంది మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో బస్సు, టిప్పర్ డ్రైవర్లు సహా 19 మంది మరణించగా.. 42 మంది గాయపడ్డారు. క్షతగాత్రులకు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇందులో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో మెరుగైన వైద్యం కోసం అధికారులు వారిని హైదరాబాద్ లోని నిమ్స్, గాంధీ ఆస్పత్రులకు తరలించారు.

# జోగి బ్రదర్స్ నెల్లూరు జైలుకు తరలింపు

(మొదటి పేజీ తరువాయి)

అయితే, కోర్టు ఆదేశాల మేరకు జోగి సోదరులని మధ్యాహ్నం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రత్యేక ఎస్కార్ట్‌తో జోగి బ్రదర్స్‌ను పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు తామే నకిలీ మద్యం వ్యవహారాన్ని వెలికి తీయించామని.. మేం లేకపోతే కూటమి ప్రభుత్వం నీరుగార్చేది అంటూ ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం యూనిట్, సీసాలను స్వాధీనం చేసుకున్న సమయంలో మాజీ మంత్రి జోగి రమేష్ అక్కడకు వచ్చి నానా యాగీ చేశారు. చివరకు ఆయన పాత్ర బయట పడడంతో ఆదివారం అరెస్టయ్యారు. గత నెల 6న ఇబ్రహీంపట్నంలోని జనార్దన్‌రావుకు చెందిన పాత ఏఎన్ఆర్ బార్‌లో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేసి నకిలీ మద్యం తయారీ గుట్టురట్టు చేశారు. ఆ సమయంలో జోగి.. తన అనుచరులను వెంటబెట్టుకుని అక్కడకు వచ్చారు. నానా హడావుడి చేశారు. నకిలీ మద్యం డంపు వెలుగులోకి వచ్చేందుకు తామే కారణమని చెప్పుకొచ్చారు. ఈ వ్యవహారంలో తనకున్న లింకులను దాచి పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించారు. పెద్దఎత్తున ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. నారా వారి సారా అంటూ చలోక్తులు విసిరారు. ప్రభుత్వమే నకిలీ మద్యం తయారు చేయిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రధాన నిందితుడు జనార్దన్‌రావు లొంగుబాటుతో జోగి రమేష్ వ్యవహారమంతా బయటకు వచ్చింది. మద్యం తయారీ ముడిసరకులను స్వాధీనం చేసుకునే సమయంలోనూ ఎక్సైజ్ పోలీసుల విధులకు జోగి రమేష్ ఆటంకం కలిగించారు. చివరకు వారి ఫిర్యాదుతో ఆయనపై ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది.

# లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీ

(మొదటి పేజీ తరువాయి)

లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్ల్డ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం భేటీ అయ్యారు. లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థ అతిపెద్ద విద్యుత్ సరఫరాదారుగా ఉంది. ఈ నేపథ్యంలో పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతి, విశాఖపట్నంలలో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎం వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు స్పష్టం చేశారు సీఎం. 160 గిగావాట్లు గ్రీన్‌ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని వెల్లడించారు. అలాగే. విద్యుత్ రంగంలో ప్రభుత్వ పాలసీలు వివరించారు ముఖ్యమంత్రి. ఈ రంగంలో ఏపీ నిర్దేశిరచుకున్న మన లక్ష్యాలను వెల్లడించారు ముఖ్యమంత్రి. ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్ల్డ్‌ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. ఇకపోతే యూకే పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు హిందుజా గ్రూప్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థ నిర్ణయించింది. విశాఖలో హిందుజా పవర్‌ప్లాంట్ సామర్థ్యాన్ని 1,600 మెగా వాట్లు పెంచడం, రాయలసీమ విద్యుత్ ఎ÷-లాంట్లు, మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ఎ÷-లాంట్, ఏపీ వ్యాప్తంగా విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ఆ సంస్థ దశవారీగా పెట్టుబడులు పెట్టనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, హిందుజా గ్రూప్ మధ్య ఒప్పందం కుదిరింది.

# ఏపీకి పెట్టుబడుల జాతర...

**రూ.9.8 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలకు రంగం సిద్ధం: మంత్రి నారా లోకేశ్**

అమరావతి,**నవంబర్ 3ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో భారీ ముందడుగు వేస్తోంది. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా ప్రతిష్ఠాత్మక 'సీఐఐ భాగస్వామ్య సదస్సు'ను నిర్వహించనుంది. ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలోకి రూ.9.8 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, 7.5 లక్షల ఉద్యోగాలను సృష్టించే దిశగా కీలకమైన 410 అవగాహన ఒప్పందాలు (%వీశీఖ%లు) కుదరనున్నాయని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈ సదస్సు కేవలం పెట్టుబడులకే పరిమితం కాకుండా.. ప్రజలు, ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థల మధ్య ఒక బలమైన త్రైపాక్షిక భాగస్వామ్యానికి నాంది పలుకుతుందని స్పష్టం చేసింది.

ఈ సదస్సు వివరాలను ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ సదస్సు ఒక శుభారంభం (కర్టెన్ రైజర్) వంటిదని ఆయన అభివర్ణించారు. అభివృద్ధిని కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి విస్తరింపజేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రానికి వచ్చే ప్రతి పెట్టుబడి, యువత సాధికారతకు దోహదపడాలన్నదే తమ ఆశయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, "వేగాన్ని కోరుకునే కంపెనీలు, ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుంటాయి" (%జశీఎజూఖఅఅవర్ థ్రఫ్ ఎష్ట్రశీశీంవ ంజూవవస, ఎష్ట్రశీశీంవ-ూఅఎస్త్రతీథ్రూతీథ్రసవంష్ట్ర%) అనే నినాదాన్ని ఆయన ఆవిష్కరించారు.

"ఈ సదస్సు మన ప్రజలు, మా ప్రభుత్వం, భవిష్యత్ ప్రణాళికలు కలిగిన కార్పొరేట్ సంస్థల మధ్య ఒక గొప్ప భాగస్వామ్యం. ఇక్కడ కుదిరే ప్రతి ఒప్పందం మన యువత కలలకు మేము ఇచ్చే హామీ. ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం అంటే వేగాన్ని, నమ్మకాన్ని, అవకాశాన్ని ఎంచుకోవడమే. తెలుగు వారి ఆత్మగౌరవం పునాదిగా, ప్రపంచ స్థాయి నాయకత్వం కోసం నిర్మించిన వేదిక ఇది" అని మంత్రి నారా లోకేశ్ వివరించారు.

**సదస్సు ముఖ్యాంశాలు, ప్రముఖుల హాజరు**

ఈ రెండు రోజుల సదస్సులో మొత్తం 48 సెషన్లు జరగనున్నాయి. ఇందులో ఒక ప్లీనరీ, 27 టెక్నికల్ సెషన్లు, 3 స్టాండలోన్ సెషన్లు, 11 రాష్ట్రాలకు సంబంధించిన ప్రత్యేక సెషన్లు ఉంటాయి. జీ20 సభ్య దేశాలతో సహా 45 దేశాల నుంచి 300 మంది విదేశీ ప్రతినిధులు, 72 మంది అంతర్జాతీయ వక్తలు పాల్గొననున్నారు.

ఈ సదస్సు ప్రాధాన్యతను తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కీలక మంత్రులు హాజరు కానున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి, సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డా. జితేంద్ర సింగ్ వంటి ప్రముఖులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు మద్దతు తెలపనున్నారు.

అంతేకాకుండా, ఒప్పందాలతో పాటు రాష్ట్రంలో వికేంద్రీకృత అభివృద్ధిని బలపరుస్తూ, 2.5 లక్షల ఉద్యోగాలను సృష్టించే రూ.2.7 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు కూడా చేయనున్నారు.

**గత 16 నెలల ప్రగతి.. కంపెనీలు ఏపీని ఎందుకు ఎంచుకుంటున్నాయి?**

గత 16 నెలల్లో తమ ప్రభుత్వం సాధించిన పారిశ్రామిక ప్రగతిని లోకేశ్ ప్రముఖంగా ప్రస్తావించారు. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రూ.1.5 లక్షల కోట్లతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌ను నెలకొల్పేందుకు కేవలం 14 నెలల్లోనే ఫాస్ట్-ట్రాక్ పద్ధతిలో అనుమతులు ఇచ్చామని గుర్తుచేశారు.

గూగుల్ సంస్థ విశాఖలో డేటా, ఏఐ హబ్ ఏర్పాటుకు సుమారు రూ.15 బిలియన్ల పెట్టుబడి పెట్టడం, బీపీసీఎల్ రిఫైనరీ విస్తరణకు రూ.1 లక్ష కోట్లు, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కోసం రూ.1.65 లక్షల కోట్లు కేటాయించడం వంటివి రాష్ట్రంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. దేశంలోని టాప్-10 సోలార్ తయారీదారులలో ఐదు కంపెనీలు తమ కార్యకలాపాల విస్తరణకు ఏపీని ఎంచుకున్నాయని తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 4 నవంబర్ 2025

# కొత్తూరు సుబ్బ రాయుని అన్నదానంనకు 40 వేల రూపాయలు విరాళం.

## కార్తీక ఆదివారం నాడుభక్తులతో కిక్కిరిసిన కొత్తూరు.



**ఆంధ్ర ప్రగతి పాణ్యం. ఎస్.కొత్తూరు నవంబర్ 03:** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. కార్తీక మాసమును పురస్కరించుకుని రెండవ ఆదివారం జిల్లా నలుములలు నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై దర్శనం, అభిషేకములు, భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొన్నారు. ఈ సందర్భంగా హాజరైన భక్తులందరికీ అన్నప్రసాదము వితరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యములు కలుగకుండా ఆలయ ఈవో అర్చకులు సిబ్బంది చర్యలు చేపట్టారు.

**"అన్నదానమునకు 40 వేలు విరాళం".**

కార్తీక మాసమును పురస్కరించుకొని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్వహించ బడుతున్న అన్నదానమునకు భక్తులు 40 వేలు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. కోవేలకుంట్ల పట్టణమునకు చెందిన చంద్రశేఖర్, తులశమ్మ దంపతుల కుమారులు సాయి సుబ్రమాణ్యం, సుమంత్ వారికి ఉద్యోగము రావడంతో ఇంటి ఇలవేల్పు అయినందున మొక్కుబడిగా 40 వేల రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారి సిబ్బంది పాల్గొన్నారు.



# కొత్తూరు సుబ్బరాయుని హుండీ లెక్కింపు 24.69 లక్షల రాబడి..!

## -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.





**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు. పాణ్యం. నవంబర్ 4.** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు స్వామి వారి భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకలు సోమవారం నిర్వహించిన హుండీ లెక్కింపు వల్ల రూ౹౹ 24 లక్షల 69 వేల 127 రూపాయలు రాబడి. 10 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారం, 747 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు దేవదాయ శాఖ నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి పి.హరిచంద్రా రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడినదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, బీరం శివరామిరెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, నందివర్గం బ్యాంక్ అధికారులు అఖిల్, పాణ్యం ఏఎస్ఐ రఫీ, పీసీ నందునాయక్, అప్రైజర్ వెంకటసుబ్బయ్య, నంద్యాల బాలాజీ సేవా సమితి సభ్యులు, శ్రీరామ సేవా ట్రస్ట్ సభ్యులు నంద్యాల వారు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిఎం సూర్య ఘర్ పథకంను ప్రతి ఒక్కరూ వినియోగించుకోండి.

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 03:** పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా రూఫ్‌టాప్ ఉన్న ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేయడం ద్వారా కుటుంబాలకు సుమారు 25 సంవత్సరాలపాటు ఉచిత విద్యుత్ లభించే అవకాశం ఉందని, ఈ విషయంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జరిగిన ప్రజా పరిష్కార వేదిక అనంతరం, కలెక్టర్ పిఎం సూర్య ఘర్ పథకం అమలు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్, డిప్యూటీ కలెక్టర్లు, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం సూర్య ఘర్ పథకం కింద రూఫ్‌టాప్ ఉన్న ప్రతి కుటుంబం ఇంటిపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా, అతి తక్కువ విద్యుత్ బిల్లులు రావడమే కాకుండా ఉత్పత్తి అయిన అదనపు విద్యుత్తును గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఆదాయాన్ని కూడా పొందవచ్చని వివరించారు. జిల్లాలో ఈ పథకం అమలుకు భాగంగా ఐదు మండలాల్లో ఐదు గ్రామాలను మోడల్‌గా ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సిరివెళ్ల మండలంలోని గోవిందపల్లె, వెలుగోడు మండలంలోని వేల్పనూరు, బనగానపల్లె మండలంలోని నందవరం, నందికొట్కూరు మండలంలోని వడ్డెమాను, డోన్ మండలంలోని చిన్న మల్కాపురం... ఈ గ్రామాల్లోని ప్రతి ఇంటికీ రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేసే పనులను ఆరు నెలల కాలవ్యవధిలో 100% పూర్తి చేస్తే, సదరు గ్రామానికి కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయల అభివృద్ధి నిధులు మంజూరు చేస్తుందని కలెక్టర్ వెల్లడించారు. ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం కోసం సంబంధిత మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు మరియు నియోజకవర్గ స్పెషల్ అధికారులు ప్రతి గ్రామాన్ని మోడల్‌గా మార్చే దిశగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుకు గృహ లబ్ధిదారులు బ్యాంకుల ద్వారా రుణాలు పొందే సౌకర్యం కూడా అందుబాటులో ఉందని కలెక్టర్ వివరించారు. అధికారులు ప్రజలకు పథకం ప్రయోజనాలను వివరించి, ప్రతి ఇంటిని ఈ కార్యక్రమంలో భాగం చేసేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు.

# ఇవీ చార్జింగ్ స్టేషన్ల స్థాపనకు అనువైన ప్రదేశాలను గుర్తించండి.

## -జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 03:** నంద్యాల పట్టణంలో ఇవీ చార్జింగ్ స్టేషన్ల స్థాపనకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఇవీ చార్జింగ్ స్టేషన్ల స్థాపనకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయల వ్యయంతో దేశవ్యాప్తంగా ఇవీ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టిన నేపథ్యంలో, రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఈ ప్రాజెక్టు అమలు కానుందని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద 100 శాతం సబ్సిడీతో చార్జింగ్ స్టేషన్లు నెలకొల్పే అవకాశం ఉందని పేర్కొన్నారు. నంద్యాల పట్టణ పరిధిలో, జాతీయ రహదారుల వెంట, పబ్లిక్ ఉపయోగానికి అనువైన ప్రదేశాలలో 24 గంటల పాటు నిరంతరాయంగా పనిచేయగల స్టేషన్ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలన్నారు. నెట్‌క్యాప్ సంస్థ ఈ ప్రాజెక్టును నిర్వహించబోతోందని, అవసరమైన వెరిఫికేషన్, అనుమతుల ప్రక్రియ పూర్తైన తర్వాత ఒక్కో చార్జింగ్ స్టేషన్‌ను సుమారు 35 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ వివరించారు. ఈ నేపథ్యంలో 30%ఇ%40 మరియు 50%ఇ%60 పరిమాణాల స్థలాలను ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో గుర్తించి, వారం రోజుల్లో నివేదిక సమర్పించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈవి చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతుందని, కాలుష్యం తగ్గుతుందని, ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. నెట్ క్యాప్ డెవలప్మెంట్ అధికారి డి. వీరేంద్ర బాబు ఇవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన అంశాలను వివరించారు.

# జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రదానం.

## నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో నగదు బహుమతుల ప్రదానం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 03:** నంద్యాల జిల్లా చెస్ సంఘం, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో ఈపూరి శేషయ్య శెట్టి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జింకా ఆడిటోరియంలో జరిగిన జిల్లా స్థాయి ఓపెన్ చదరంగం పోటీలలో విజేతలకు నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, పారిశ్రామికవేత్త ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో పతకాలు, ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేయడం జరిగింది.నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవం లో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,కోశాధికారి అమిదేల జనార్ధన్ అతిథులుగా పాల్గొని మొదటి పది స్థానాలు సాధించిన వారికి ట్రోఫీలు,నగదు బహుమతులు, వివిధ వయసు కేటగిరీలలో విజేతలకు పతకాలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ గెలిచినవారు తమ గెలుపు స్థానాన్ని నిలబెట్టుకోవడానికి,విజయం అందుకోని వారు తదుపరి పోటీలలో విజయాలు సాధించడానికి కోచ్ ల పర్యవేక్షణలో నిత్య సాధన ద్వారా క్రీడలలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. ఆ విధమైన అంకితభావం,క్రమశిక్షణ క్రీడాకారులకు చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో చెస్ జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు మేడం చంద్రశేఖర్,టోర్నమెంట్ పర్యవేక్షకులు వెంకటరావు, గెలివి శ్రీకాంత్, సత్య సాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మణికంఠ,నేషనల్ ఆర్బిటర్ సుజాత,వ్యాయామ ఉపాధ్యాయులు మాలిక్ భాషా, జస్ట్ కోచ్ శ్రీనివాసులు బహుమతి ప్రధానోత్సవం లో పాల్గొన్నారు.

**నంద్యాల జిల్లా చదరంగం పోటీ విజేతలు:**

ఇమామ్ హుసేని ప్రథమ స్థానం,యుగంధర్ ద్వితీయ స్థానం, రిషితా బాయ్ తృతీయ స్థానం సాధించగా, తదుపరి ఆరు స్థానాలు మన్విత్ నాయక్,జానకి రామ రాజు,మోక్షిత్ కుమార్,సాయి కార్తికేయ,శాలెం మణికుమార్,లక్ష్మీ సందీప్,హార్జిత్ వర్మ సాధించి ట్రోఫీలు నగదు బహుమతులు అందుకున్నారు.

# పిజిఆర్ఎస్ దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించండి.

**పారిశుధ్య చర్యలు, త్రాగునీటి పరిశు భ్రతపై ప్రత్యేక దృష్టి సారించండి.**

**కౌలు రైతులకు నష్టపరిహారం అందేలా నివేదికలు సిద్ధం చేయండి.**

**పిజిఆర్ఎస్‌కు 266 దరఖాస్తులు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 03:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో, నిర్ణీత కాల వ్యవధిలో, ప్రజలు సంతృప్తి చెందే రీతిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి, నాణ్యతతో నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మొంథా తుఫాన్ కారణంగా పంటలు, మట్టి మిద్దెలు, మౌలిక వసతులకు జరిగిన నష్టాలపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ ప్రభావం కారణంగా పలు మండలాలలో పంటలకు గణనీయమైన నష్టం సంభవించిందని, ఇప్పటివరకు అందిన నష్ట నివేదికలను పరిశీలించి, ఇంకా పెండింగులో ఉన్న గ్రామాల పంట నివేదికలను వెంటనే సిద్ధం చేసి జిల్లా కార్యాలయానికి సమర్పించాలని వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పంట పొలాలను గుత్తకు తీసుకుని పంటలు పండించే కౌలు రైతులకు కూడా నష్టపరిహారం అందే విధంగా నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామని కలెక్టర్ పేర్కొన్నారు. పంట నష్టం అంచనాలు పూర్తయిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో పూర్తిగా లేదా పాక్షికంగా దెబ్బతిన్న మట్టి మిద్దెలలో నివాసముంటున్న కుటుంబాల వివరాలు ౹ ప్రతి సచివాలయం వారీగా బాధితుల ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా నంబర్, మరియు సంబంధిత వివరాలను నిర్ణీత ప్రోఫార్మాలో పొందుపరచి సమర్పించాలని సంబంధిత ఆర్డీవోలు, తహసీల్దారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇంకా కెనాల్స్, వాగులు, వంకలు, చెరువులు వంటి నీటి వనరుల వద్ద గండ్లు పడి తాత్కాలికంగా కట్టడి చేసిన ప్రాంతాలను పరిశీలించి, శాశ్వత మరమ్మతులు చేపట్టే చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య లోపాలు స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో, సంబంధిత సచివాలయ సిబ్బంది, సానిటేషన్ వర్కర్లు, ఈఓఆర్డీలు, పంచాయతీ మరియు మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీరు కలుషితమవుతున్నట్లు పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆర్డబ్ల్యూఎస్ మరియు మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, శుద్ధ జల సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

డోన్ పట్టణానికి చెందిన కె. కవీశ్వరుడు, జగదుర్తి గ్రామానికి చెందిన సర్వే నెం. 89%–ూ%2లో ఉన్న 2.59 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేసానని... సదరు భూమి 'చుక్కల భూమి'గా నమోదు కావడంతో, దానిని చుక్కల భూముల జాబితా నుండి తొలగించవలసిందిగా జిల్లా కలెక్టర్‌కి దరఖాస్తు సమర్పించారు. నంద్యాల




మండలం, అయ్యలూరు గ్రామానికి చెందిన ఎస్.ఎం. హబీబుల్లా, ఇటీవల మొంథా తుఫాను కారణంగా అధిక వర్షాలు కురవడంతో గ్రామంలోని పాఠశాల పరిసరాల్లో నీరు నిలిచి, విద్యార్థులు పాఠశాలకు రావడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కి దరఖాస్తు సమర్పించారు.

డోన్ మండలం, దొరపల్లె గ్రామానికి చెందిన మెడసరి గోపాల్, వాహన మిత్ర పథకం కింద తనకు సంబంధించిన నగదు జమ కాలేదని, అలాగే తన ఇద్దరు పిల్లలకు కూడా "తల్లికి వందనం" పథకం కింద నగదు అందలేదని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 266 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. అన్ని అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి హోమ్ స్టే విధానం.

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 03:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం మరియు పర్యాటకులకు బడ్జెట్-ఫ్రెండ్లీ వసతి సదుపాయాలు అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకొని "హోమ్ స్టే" మరియు "బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్" విధానాలను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులు హోటళ్లలో కాకుండా స్థానిక ప్రజలతో కలసి సొంత ఇంటి వాతావరణంలో వసతి పొందే అనుభూతిని పొందేలా చేయడం, అలాగే తక్కువ ఖర్చుతో పరిశుభ్రమైన, నాణ్యమైన వసతి సదుపాయాలు అందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. ఈ విధానం ద్వారా స్థానిక ప్రజలకు, ముఖ్యంగా గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రాష్ట్రంలోని హెరిటేజ్, గ్రామీణ, గిరిజన, దేవాలయ మరియు నేచర్ టూరిజం రంగాల అభివృద్ధికి తోడ్పడుతుందని ఆమె పేర్కొన్నారు. హోమ్ స్టే లేదా బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ వసతి ఏర్పాటు చేయదలచిన యజమానుల కోసం పర్యాటక శాఖ మార్గదర్శకాలు విడుదల చేసినట్లు కలెక్టర్ చెప్పారు. యజమానులు తమ ఇంటిలో కనీసం ఒక గది నుండి గరిష్ఠంగా ఆరు గదుల వరకు పర్యాటకులకు అద్దెకు ఇవ్వవచ్చుని, అయితే యజమాని తప్పనిసరిగా ఆ ప్రాంగణంలోనే నివసిస్తూ ఉండాలని చెప్పారు. పర్యాటకులకు ఎయిర్ కండీషనింగ్, టీవీ, ఇంటర్నెట్, పరిశుభ్రమైన వాతావరణం, సురక్షిత తాగునీరు వంటి కనీస సౌకర్యాలు తప్పనిసరిగా అందించాలన్నారు. హోమ్ స్టే యజమానులు పర్యాటక శాఖలో లేదా %అఅసష్ట్రఊ.శీబతీఅం౦ఎ.స్త్రశీజ.అఅ% పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని, రిజిస్టర్ అయిన వారికి పర్యాటక శాఖ తరపున రాయితీలు మరియు ప్రోత్సాహకాలు లభిస్తాయని వివరించారు. రిజిస్టర్ అయిన యజమానులకు విద్యుత్, వాటర్ ట్యాక్స్, ఇంటి పన్నులు మొదలైన వాటిపై సాధారణ వినియోగదారుల తరహాలో రాయితీలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల యజమానులు ఏ.పి. పర్యాటక శాఖ అధికారిక వెబ్‌సైట్లు **http://nidhi.tourism.gov.in, http://aptourism.gov.in/trades/login/#firm registration** ను సందర్శించి లేదా జిల్లా పర్యాటక కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు ఫారమ్ పొందవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకునే వారు గుర్తింపు మరియు చిరునామా రుజువులు, ఆస్తి యాజమాన్య పత్రాలు, స్థానిక అథారిటీ నుంచి ఎన్.ఓ.సి., ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్ వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం నంద్యాల జిల్లా పర్యాటక కార్యాలయాన్ని సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ప్రజా ఫిర్యాదులను విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.!

**అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ నవంబర్ 03:**
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు ఫిర్యాదిదారుల నుండి 102 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ గారు ఫిర్యాదిదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన భరద్వాజ్ శర్మ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 03:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ ను శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు చిటాబొట్ల భరద్వాజ్ శర్మ సోమవారం నాడు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని కలిసిన సందర్భంగా ట్రస్ట్ బోర్డు సభ్యుడు చిటాబొట్ల భరద్వాజ్ శర్మ శ్రీశైలం దేవస్థానం మరియు భక్తుల సౌకర్యాలకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. శ్రీశైలం అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి మంత్రి ఫరూక్ తో చర్చించినట్లు తెలిపింది.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి మరియు భక్తుల సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ట్రస్ట్ బోర్డు సభ్యుడు చిటాబొట్ల భరద్వాజ్ శర్మ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ఇరగదిన్నెల బాలు పాల్గొన్నారు.

# పేదల పాలిట కల్పతరువు.. సీఎం రిలీఫ్ ఫండ్.!

**- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.**

**నిరుపేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వంలో కొండంత అండ.**

**పేదలకు కూటమి ప్రభుత్వంలో కనీవినీ ఎరుగని రీతిలో వైద్య సహాయం.**



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె నవంబర్ 03:**
కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట వరంగా మారిందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నేడు బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 41 మంది లబ్ధిదారులకు రూ. 25,98,124/- విలువైన చెక్కులను మంత్రి చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోందన్నారు. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు.. చెక్కుల పంపిణీ సందర్భంగా వైద్య సహాయం అందుకున్న రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని.. వారి యోగక్షేమాలను మంత్రి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, మంత్రికి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## మహానందిశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి మహానంది, నవంబర్ 03** కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా శ్రీ కామేశ్వరి మహానంది ఈశ్వర స్వామివార్లను దర్శించుకున్న రాజశేఖర్ రెడ్డి. వీరికి ముందుగా టిడిపి నాయకులు, దేవస్థానం ఈవో ఎన్ శ్రీనివాస్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కుంకుమార్చన, అభిషేకం స్వామి అమ్మవార్లకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపం నందు ఈవో, ఏఈఓ మధు మెమెంటో ఇచ్చి, వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వాదం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేసిన వేద పండితులు. ఈ కార్యక్రమంలో మహానంది తహసీల్దార్ రమాదేవి, ఎస్సై రామ్మోహన్ రెడ్డి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరద నీటి ప్రవాహానికి కోతకు గురైన డిజిపి కాలువ.

**పరిశీలించిన టీ జి పి చైర్మన్ చెన్నా రెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి**



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల నవంబర్ 03:**
ఇటీవల కురిసిన మోంత తుఫాను కారణంగా వరద నీరు తెలుగుగంగ ప్రధాన కాలువలో ఉద్ధృతంగా ప్రవహించడం వల్ల పలుచోట్ల ప్రధాన కాలువ కోతకు గురైందని తెలుగుగంగ ఆయకట్టు రైతన్నలు టి జి పి ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డికి మరియు తెలుగు గంగా అధికారులకు వివరించారు. రైతుల సూచన మేరకు టీజీపీ చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి తెలుగుగంగ అధికారులు మరియు రైతులు నీటి కోతకు గురై కొన్ని చోట్ల గండి పడే ప్రమాదాలు నెలకొని ఉన్న కాలువ కట్టను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తెలుగుగంగ ప్రధాన కాలువ 34.400 నెంబర్ రాయి కిలోమీటర్ వద్ద వరద నీటి కోతకు గురైన ప్రధాన కాలువ కట్టలను టీ జి పి చైర్మన్ పరిశీలించారు. వరి పొట్ట దశ చివరి దశలో ఉన్నందున నీటి ఎద్దడి ఎదురైతే రైతన్నలు తీవ్రంగా నష్టపోతారని చేతికొచ్చిన పంట నోటి దాకా వచ్చే పరిస్థితి తీసుకురావాల్సిన అవసరం అధికారులపై ఎంతైనా ఉందని తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి సంజీవ కుమార్ రెడ్డి టి జి పి అధికారులకు తెలియజేశారు. వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి రైతులకు ఎటువంటి సమస్య తలెత్తకుండా తగిన పనులు చేపట్టాలని చైర్మన్ ఆదేశించారు. తెలుగంగ ప్రధాన కాలువతో పాటు ఉప కాలువలలో సైతం అధిక నీటి ప్రవాహానికి కాలువలు బలహీనమై పలుచోట్ల గండి పడే ప్రమాదం ఉన్నదని అన్నారు. రుద్రవరం మండలం చిలకలూరు గ్రామ పరిధిలో 19ఎ బ్లాక్ ఉప కాలువ బలహీనమై గండ్లు పడే ప్రమాదం ఉందని తెలుగు గంగ కట్టను మరమ్మతులు చేసి కట్టపై ఉన్నటువంటి ముళ్ళ కంపను తొలగించాలని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన తెలుగుగంగ కాలువతోపాటు ఉపకాలువలు లాకులు, షెటర్లు తదితర వాటి పనితీరు పరిశీలించి రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఆటంకం ఇబ్బంది తలెత్తకుండా తగిన జాగ్రత్త వహించాలని టీజీపీ చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి.!

**-రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖమంత్రి ఎన్ఎండి ఫరూక్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 03:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రివర్యులు ఫరూక్ స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆయన తక్షణమే ఆయా సమస్యలకు సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరఫున, తెలుగుదేశం పార్టీ తరఫున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# జిల్లా స్థాయి బాల బాలికల చేస్ , షటిల్ క్రీడా పోటీలు ప్రారంభించిన ఎన్ ఎండి ఫిరోజ్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 03:**
నంద్యాల జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నంది అకాడమీ ఇండోర్ స్టేడియం నందు నిర్వహించిన అండర్-14 %ఁ% 17 విభాగాల బాల బాలికల చేస్ మరియు షటిల్ జిల్లా క్రీడా పోటీలు మరియు జట్ల ఎంపిక కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై యువ క్రీడాకారులతో కలిసి ఆడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ భారత మహిళా జట్టు వరల్డ్ కప్‌లో విజయం సాధించి దేశానికి గౌరవాన్ని తెచ్చిందని,ఆ విజయం ప్రతి యువ క్రీడాకారుడికి స్ఫూర్తిదాయకమని, నంద్యాల క్రీడాకారులు కూడా అదే ఉత్సాహంతో ప్రతిభ చూపి జాతీయ స్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు.నంద్యాలకు చెందిన ప్రతిభ గల ప్రతి క్రీడాకారుడికి అన్ని విధాలా అండగా ఉంటానని, క్రీడల ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, పట్టుదల, జట్టుతో పని చేసే తత్వం పెంపొందుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 4 నవంబర్ 2025

# కుర్ని సోదరులు ఐకమత్యంగా మెలగండి : బిసి రాజారెడ్డి.

## కుర్ని (నేసే) దైవాచార సంఘం వారి కార్తీకమాస వనభోజన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిసి రాజారెడ్డి.

**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె నవంబర్ 03:**
ఐకమత్యంగా మెలిగి అభివృద్ధికి ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి సూచించారు.
బనగానపల్లె పట్టణంలోని మంగళవారం పేట కు చెందిన కుర్ని (నేసే) దైవాచార సంఘం ఆహ్వానం మేరకు ఆదివారం నాడు ఏర్పాటుచేసిన కార్తీక వనభోజనం కార్యక్రమానికి బిసి రాజా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనభోజన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భోజనం వడ్డించారు.



కార్తిక వనభోజన కార్యక్రమంలో పాల్గొనడం వల్ల స్నేహభావంతో పాటు ఆధ్యాత్మికత పై అవగాహన కలుగుతుందని, హిందువులకు పవిత్రమైన మాసం కార్తీక మాసం అని కార్తిక మాసంలో పూజా కార్యక్రమాలు



వనభోజన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని బిసి రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీలకంటేశ్వర స్వామి దేవాలయ సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# యాగంటి ఎర్రమల గిరిపై కార్తీక పౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం.

## పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకాశ మహాదీపోత్సవం.

**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె, నవంబర్ 03:**
కార్తీకమాసోత్సవం పురస్కరించుకుని ఈ నెల 5న కార్తీక పౌర్ణమి రోజున నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం ఎర్రమల కొండల్లో వెలసిన సుప్రసిద్ధ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో నిత్యం వెలిగే ఆకాశదీపం, భక్తులు వెలిగించే లక్ష దీపోత్సవం వెలుగులతో పాటు ఎర్రమల కొండల్లోని ఎగువన ఉన్న పశ్చిమ పర్వతసానువుల్లో ఆకాశ మహా దీపోత్సవంవెలుగుతో అలరారనుంది. ఉమామహేశ్వర స్వామి ప్రియభక్తుడు, క్షేత్రం అభివృద్ధికి అహర్నిశలు తపించే పాణ్యం మాజీ ఎమ్మెల్యే , వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రామభూపాల్ రెడ్డి 2022లో ఈ క్షేత్రంలో ప్రతి ఏడాది అరుణాచలంలో వెలిగే జ్యోతి ఉత్సవం తరహాలో కార్తీక పౌర్ణమి రోజున అఖండ జ్యోతి వెలిగేలా ఏర్పాట్లు చేశారు. 5 వ తేదీ పౌర్ణమి రోజున సాయంత్రం 5.30 గంటలకు ఎర్రమలగిరుల్లో ఆకాశదీపం దేదీప్యమానంగా వెలగనుంది. ఇందుకు సంబంధించి సోమవారం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాలరెడ్డి,ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమామహేశ్వరెమ్మలు మహాదీపోత్సవం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.
వివరాల్లోకి వెళితే.. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ క్షేత్రంలో శివుడు లింగాకారంలో కాకుండా పార్వతిసమేతంగా విగ్రహరూపాన స్వయంభువుగా వెలసి భక్తులకు దర్శనమిస్తున్నారు. సాధారణ రోజుల్లోనే కాకుండా, ప్రతియేటా మాఘమాసంలో,కార్తీక మాసంలో,



శివరాత్రి పండుగ పర్వదినాల్లో పెద్ద ఎత్తున భక్తులు ఈ క్షేత్రానికి వచ్చి ఉమామహేశ్వరులను దర్శించుకుంటారు.
కాలజ్ఞాన తత్వవేత్త శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి తన కాలజ్ఞానంలో కలియుగాంతన యాగంటి బసవయ్య అంతకంతకు పెరిగి రంకె వేస్తాడని ప్రవచించిన నంది విగ్రహం ఇక్కడ ప్రత్యేకత. అలాగే నిత్యం జాలువారే నీటిబుగ్గ ప్రవాహంతో ఏర్పడిన చిన్నకొనేరు,పెద్ద కోనేరు భక్తులకు కనువిందు చేస్తుంటాయి. దీనితో రెండు తెలుగు రాష్ట్రాలనుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలనుంచి శివానుగ్రహంతో పాటు సహజ సిద్ధమైన ప్రకృతి రమణీయత వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు వస్తూండటంతో ఈ క్షేత్రం నిత్యం సందడిగా ఉంటుంది. అయితే ఇంతటి ప్రాశస్త్యం ఉన్న యాగంటి క్షేత్రం మరింత ప్రసిద్ధి చెందేలా శ్రీ ఉమామహేశ్వర స్వామి ప్రియభక్తుడు, క్షేత్రం అభివృద్ధికి అహర్నిశలు తపించే పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ క్షేత్రంలో ప్రతి ఏడాది కార్తీక పౌర్ణమి రోజున అఖండ



జ్యోతి వెలిగేలా ఏర్పాట్లు చేశారు.2022లో యాగంటి పర్వతసానువుల్లో...ఒక గిరిపై అరుణాచలంలో పౌర్ణమి రోజున ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారో అలాంటి ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా అఖండ జ్యోతిని వెలిగించేందుకు 1000 కేజీల ఆవు నెయ్యితో, 150 నుంచి 180 మీటర్ల దీపపువత్తి వెలిగేలా శాశ్వత స్తూపం ఏర్పాటు చేసారు. మొట్ట మొదటిసారిగా అదే ఏడాది అఖండ జ్యోతి వెలుగులు క్షేత్రం నలుదిశలా కనిపించాయి. వరుసగా నాలుగవ సంవత్సరం కాటసాని రామభూపాల రెడ్డి , శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సంస్థ, దాతల సహకారంతో బుధవారం కార్తీక పౌర్ణమి రోజున సాయంత్రం 5.30 ని.లకు అఖండ మహాదీపోత్సవ జ్యోతి వెలిగించటానికి అన్ని ఏర్పాట్లు వేగవంతంగా చేస్తున్నారు. కార్తీక పౌర్ణమి యాగంటి క్షేత్రానికి విచ్చేసి భక్తులు అఖండ జ్యోతిని దర్శించుకుని ఆ పరమశివుని కృపకు పాత్రులు కావాలని కాటసాని రామభూపాల రెడ్డి కోరారు.

# నాగులకట్ట వద్ద కార్తీక సోమవారం రోజున ప్రత్యేక పూజలు..!

## -దాతలు సహకారంతో భక్తులకు ప్రసాదం పంపిణీ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ప్రతినిధి. నవంబర్ 03:**
నంద్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ నాగులకట్ట వద్ద కార్తీక మాసం రెండవ సోమవారం రోజున బొగ్గరపు నారాయణ వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు మరియు అభిషేక పూజలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. నంద్యాల రైల్వే స్టేషన్ కు నూనెపల్లి నుంచి వచ్చే రహదారి పక్కన ఉన్న వినాయక గుడి, నాగుల కట్ట శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యం స్వామి, పరమేశ్వరుడు, శ్రీ వెంకటేశ్వరస్వామి, సాయిబాబా, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ రాఘవేంద్ర స్వామి, నవగ్రహ చిన్న మండపాలు పూర్వం నుంచి ఏర్పాటు చేసుకొని మూలసాగరం, నూనెపల్లి, సాయిబాబా నగర్, ఎంఎస్ నగర్, తదితర కాలనీల భక్తులు పూజలు చేసూకుంటూ తమ మొక్కుబడులు తీర్చుకీంటున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు నారాయణ, వారి మిత్ర బృందం ఈ సామూహిక చిరు ఆలయాల్లో ప్రతి పండుగ ఘనంగా జరుపుకొని అటు వెళ్లే బాటసారులకు అన్న ప్రసాద వితరణ చేస్తూ వస్తున్నారు. కార్తీక మాసం పురస్కరించుకొని గత కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేకంగా విచ్చేసిన భక్తాదులందరికి మరియు కాలనీల భక్తులకు




ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను దాతల సహకారంతో నిర్వహిస్తున్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తల్లిదండ్రులు ఇంతకు పూర్వం ఇక్కడ స్వామివారి పూజా కైంకర్యాలు నిర్వహించే వారని అనంతరం నాకు ఆస్తిగా ఈ నాగుల కట్ట స్వామి వార్లకు పూజ చేసుకొనే అవకాశాన్ని బాధ్యతగా ఇచ్చారని ఈ సందర్భంగా తెలిపారు. నేను ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తు నాకు వచ్చిన వేతనంలో సగం వేతనం దేవుని పూజ కైంకర్యాలకు అభివృద్ధికి వినియోగిస్తున్నానని అది నాకు ఎంతో తృప్తిని,



సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. రైల్వే అధికారులు ఇంతకు ముందు పర్వదినాల్లో వంట చేసుకొనే వెసులుబాటు ఇచ్చి సహకరించేవారని, ఇప్పుడు ఆలయాలపై ఉన్న రేకులు తొలగించి, వంట చేసుకోవడానికి కూడా అనుమతి నిరాకరించడంతో రోడ్డుపై చేయాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఎంతో బాధేసిందని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా దేవస్థానం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించామని ఇందులో రైల్వే సిబ్బందే ఎక్కువమంది ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తొలగించిన రేకుల షెడ్ వెంటనే వేయాలనీ, పూర్వం నుంచి ఉన్న ఆలయాలు అలాగే యధావిధిగా ఉండేలా రైల్వే అధికారులు చూడాలని విజ్ఞప్తి చేశారు.

# నంద్యాల జిల్లా వారికి 23న భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు.

## తి.తి.దే.ధర్మకర్తల మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్. -కర్నూలు జిల్లావారికి నిర్వహించే తేదీని త్వరలోనే ప్రకటన.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 03:**
గీతా జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న భగవద్గీత కంఠస్థ పఠణ పోటీలలో భాగంగా ఈ సంవత్సరము నంద్యాల జిల్లాకు గాను ఈనెల 23వ తేదీన డోన్ పట్టణంలోని శ్రీసుధా విద్యాసంస్థల నందు పోటీలు నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మకర్తల మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను వారు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులతో కలిసి కర్నూలు నగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానములు కళ్యాణ మండపం నందు ఆవిష్కరించారు. విద్యార్థులకు బాల్యం నుండే భగవద్గీత నేర్పడం వల్ల విద్యార్థులలో నైతిక విలువలు పెరగడంతోపాటు, మనోధైర్యం కూడా పెరుగుతుందని అన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు "ప్రతి ఇంటా భగవద్గీత - ప్రతి నోటా భగవద్గీత" అని సంకల్పించుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం పోటీల విధివిధానాలు మూడు విభాగాలుగా నిర్వహించనున్నారని, 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు 14వ అధ్యాయం గుణత్రయ విభాగయోగము మొత్తం 27 శ్లోకాలు,10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు 16వ అధ్యాయము దైవాసుర సంపద్విభాగయోగము మొత్తము 24 శ్లోకాలు,18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు వారికి "నిత్యజీవితంలో భగవద్గీత - భావ



విశ్లేషణ" అనే అంశంపై ఈ పోటీలు నంద్యాల జిల్లాకు, కర్నూలు జిల్లాకు విడివిడిగా పోటీలు నిర్వహించబడునని, త్వరలో కర్నూలు జిల్లాలో నిర్వహించనున్న పోటీల తేదీని ప్రకటించనున్నామని తెలిపారు. ప్రతి విభాగం నుండి విజేతలను గుర్తించి వారికి ప్రథమ బహుమతి రూ1116-00, ద్వితీయ బహుమతి రూ816-00, తృతీయ బహుమతి రూ516-00 అందించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, కళ్యాణ మండపం మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, ప్రసాద్, విశ్వహిందూ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, లలితకళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య, మద్దికుంట రాంభూపాల్ రెడ్డి, ఆవోపా నాగేశ్వరరావు, గోదాగోకులం బృందం, తరిగొండ వెంగమాంబ సేవాసమితి పి. నీలిమ, యోగామాష్టర్ బి. జయలక్ష్మి, శ్రీరామపట్టాభిషేక మహోత్సవ సమితి ప్రతినిధులతో పాటు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కర్నూలు ఉత్సవాల్లో కొప్పుల ప్రసాద్ కు సన్మానం.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 03:**
కర్నూలు ఉత్సవాలు టీజీవి కళాక్షేత్రం రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఏపీ నాటక అకాడమీ సంయుక్త నిర్వహణలో జరుగుతున్నాయి ఇందులో ఉమ్మడి కర్నూలు జిల్లా విశిష్టతను గూర్చి కవితల ప్రదర్శనల కార్యక్రమం ఏర్పాటు చేశారు. కర్నూలు ఉత్సవాల కమిటీ ఆహ్వానం మేరకు నంద్యాల వర్తమాన రచయిత కొప్పుల ప్రసాద్ పాల్గొని "రాయలసీమ ముఖద్వారం కర్నూల్ " అనే కవితను ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది టీ.జీ.వీ .కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య ,కార్యదర్శి యాగంటీశ్వర్ పాల్గొన్నారు .అనంతరం కొప్పుల ప్రసాద్ ను న్యూక్లియస్ కళాశాలల యాజమాన్యం శ్రీ మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి సుధాకర్ , తెలుగు పండిట్ అన్నెం శ్రీనివాస రెడ్డి ,కవి నరేంద్ర, కళారాధన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, అంతర్జాతీయ శాస్త్రవేత్త రవీంద్రనాథ్ ఉపాధ్యాయుల కవులు కళాకారులు అభినందనలు తెలిపారు.

# పట్టుడు కర్రలు స్వాధీనం వాహనం సీజ్..

**ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 03:** పట్టుడు కర్రలు స్వాధీనం చేసుకుని ఒక వాహనాన్ని సీజ్ చేసినట్లు విశ్వాసనీయ సమాచారం. చలమ రేంజ్ లోని అడవి ప్రాంతం నుండి అక్రమంగా తరలిస్తున్న పట్టుడు కర్రలను తరలిస్తున్న వాహనాన్ని దాడులు నిర్వహించి అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకోవడంతో కొందరిలో ఆందోళన మొదలైనట్లు సమాచారం. అధికార పార్టీకి చెందిన ఒక గ్రామానికి చెందిన ఒక ప్రజాప్రతినిధి వెదుర్లు మరియు పట్టుడు కర్రలు అక్రమంగా తరలించడానికి వెనక ఉండి ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వెదుర్లు మరియు పట్టుడు కర్రలు అటవీ ప్రాంతం నుండి సేకరించి తరలించుకోవడానికి అనుమతులు ఉన్నాయని అయినా కూడా అటవీశాఖ వేధిస్తూ దాడులు నిర్వహిస్తున్నారని ఒక ప్రజాప్రతినిధికి సోమవారం మహానందిలో ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తుంది. అటవీ శాఖ అనుమతి ఇచ్చిందా లేక ఇచ్చిన పరిమితికి మించి తరలిస్తూ ఉండడంతో దాడులు నిర్వహిస్తున్నారా అనేది తేటతెల్లకు కావాల్సి ఉంది. సాధారణంగా వెదురులను అనుమతులు ఉన్న వ్యక్తులు లేదా సంస్థ అటవీ ప్రాంతం నుండి సేకరించిన తర్వాత వాటిని స్థానిక అటవీశాఖ డిపోకు తరలించి బహిరంగ వేలం నిర్వహిస్తారు. కానీ ఇలాంటివి ఏమీ లేకుండా అనుమతులు ఇచ్చారని పేదలను మభ్యపెట్టి వారి ద్వారా సేకరించి న అటవీ సంపదను అక్రమంగా తరలిస్తున్నారా అనే విమర్శలు వినవస్తున్నాయి . ఇలాంటి వాటిపై అటవీశాఖ దాడులు నిర్వహిస్తూ ఉండడంతో మండలంలోని ఒకటి రెండు గ్రామాల కు చెందిన కొందరు వ్యక్తులు నంద్యాల లోని అటవీశాఖ కార్యాలయానికి మంగళవారం వెళ్లనున్నట్లు సమాచారం. నంద్యాలలోని అటవీ శాఖ ప్రధాన కార్యాలయంలో దీనిపై ఏమి చర్య లు తీసుకుంటారు అనేదానిపై ఉత్కంఠ నెలకొన్నట్టు తెలుస్తుంది. అటవీ శాఖ వర్గాల కథనం ప్రకారం నాగార్జునసాగర్ టైగర్ ప్రాజెక్ట్ అభయారణ్య పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అటవీ సంపద అయినా వాహనాల ద్వారా తరలిస్తూ పట్టుపడితే జరిమాణాలు కాకుండా వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఉన్నత అధికారుల నుండి స్పష్టమైన ఆదేశాలు క్రింది స్థాయి అటవీశాఖ అధికారులకు ఉన్నట్లు సమాచారం.

# ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ఉండాలి.



**ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 03:** ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ఉండాలని నంద్యాల శక్తి టీం సభ్యులు డీఎన్ ప్రసాద్, మహమ్మద్ రఫీ, వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ స్నేహలత తెలిపారు. సోమవారం ఏఎస్పీ జావలి ఆదేశాల మేరకు మహానంది మండలం మసీదుపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు.అనంతరం బాల్య వివాహాలు, పిల్లల సంరక్షణ చట్టాల గురించి వివరించారు. వారు మాట్లాడుతూ.. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌లపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దన్నారు.అమ్మాయిలకు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితి తలెత్తినా అది కచ్చితంగా తల్లిదండ్రులతో చెప్పాలని సూచించారు. మేం ఏం చేయలేం అని నిస్సహాయ స్థితి నుంచి మేం ఏదైనా చేయగలమనే ధైర్యం ఆడపిల్లల్లో రావాలని తెలిపారు.

# గూడూరి నాగరత్నమ్మ సేవలు చిరస్మరణీయం.

## సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ నవంబర్ 03:**
డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధురాలు గూడూరి నాగరత్నమ్మ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూలిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను,



శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారులిగూడూరి నాగరత్నం 1913 జూలై 6 న యర్నగూడెంలో జన్మించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. మహాత్మా గాంధీ పిలుపును అనుసరించి 1926-32 కాలంలో హరిజనోద్ధరణ, ఖద్దరు ప్రచారం వంటి నిర్మాణాత్మక కార్యక్రమాలు నిర్వహించింది. 1932లో శాసనోల్లంఘనోద్యమంలో పాల్గొని, 10 నెలల పాటు రాయవెల్లూరు, కన్ననూరు జైళ్ళలో కారాగార శిక్షను అనుభవించింది. ఆమె 1983 నవంబరు 3 న మరణించింది. ఇలాంటి మహనీయులను ఎల్లవేళల స్మరించుకుంటు వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

## తొక్కిస లాటలోమరణించిన వారికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి.

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 03:** శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది మరణించడం చాలా బాధాకరం మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి ప్రగాఢ సానుభూతి తెలుపుతూగాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రభుత్వం వీరికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరుకుంటున్నాం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది మూడో ఘటన తిరుమల, సింహాద్రి అప్పన్న స్వామి ఆలయం మరి ఇప్పుడు కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రభుత్వం నిర్వహించే దేవాలయమైన, ప్రైవేటు వారు నిర్వహించే దేవాలయం అయిన ప్రభుత్వమే పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకోవాలి భవిష్యత్తులో ఏ దేవాలయాల దగ్గర ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగ చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము.

## నందవరం చౌడేశ్వరి సన్నిధికి తైల కలశ పాదయాత్ర.






**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె,నవంబర్ 03:** లోక కళ్యాణార్థం ప్రతి ఏటా కార్తీకమాసంలో బనగానపల్లె హట్టిమునిస్వామి దేవస్థానం నుంచి నందవరం శ్రీ చౌడేశ్వరి మాత సన్నిధికి చేపట్టే తైలకళాశాల పాదయత్ర మొక్కుబడి కార్యక్రమం ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హట్టి మునిస్వామి దేవస్థానం నిర్వాహకుడు, విహెచ్ పి సంఘటన కార్యదర్శి దొంతా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు ఆశ్రమం నుంచి తలపై తైల కలశాలను ఉంచుకొని ఓం నమో భగవతే కాశీ విశాలాక్ష్మి అంటూ అమ్మవారి నామస్మరణ చేస్తూ పాదయాత్రగా బయలుదేరి సాయంత్రం నందవరం చేరుకున్నారు. సుమారు 8 కిలోమీటర్లు సాగిన ఈ పాదయాత్రలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని చౌడేశ్వరి దేవస్థానం ఆలయం చుట్టూ మూడుమార్లు తిరిగి అమ్మవారి సన్నిధికి చేరుకొని తలపై ఉన్న కలశాలను అమ్మవారికి సమర్పించారు.

**ముగిసిన దొంతా చాతుర్మాస్య మౌనదీక్ష విరమణ.**



బనగానపల్లి పట్టణంలోని హట్టిమునిస్వామి దేవస్థానం నిర్వాహకుడు, వీహెచ్పీ సంఘటనా కార్యదర్శి దొంతా వెంకటేశ్వర్లు గత నాలుగు నెలలుగా చేపట్టిన చాతుర్మాస్య మౌన వ్రత దీక్షను ఆదివారం విరమించారు. దేవస్థానంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో గీతా ప్రవచకుడు,గురూజీ రామశేషయ్య దిగంబర స్వామి ఆశ్రమ నిర్వాహకులు మాతాజీల సమక్షంలో పెద్ద ఎత్తున ఉదయం తన మౌనవ్రత దీక్షను విరమించి భక్తులతో సంభాషించారు. ఈ సందర్భంగా గీతా ప్రవచకుడు,గురూజీ రామశేషయ్య మాట్లాడుతూ గత ఐదేళ్లుగా దొంతా వెంకటేశ్వర్లు ప్రతి ఏడాది చాతుర్మాస్య దీక్షలు చేపట్టి నాలుగు నెలలపాటు మౌనవ్రతం పాటిస్తూ ఎంతో కఠోరనిష్ఠతో ఈ నియమాన్ని పాటిస్తూ వస్తున్నాడని అన్నారు. ఆయన సంకల్ప సిద్ధి అంకురదీక్ష , పట్టుదల కారణంగానే హట్టిముని స్వామి దేవస్థానము నేడు ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ బంధువులు, వి హెచ్ పి సభ్యులు వచ్చి మౌనదీక్ష విరమించిన దొంతా వెంకటేశ్వర్లును పూలమాలలు,శాలువలతో సత్కరించి సన్మానించారు.

# కాశీబుగ్గ ఘటనలో బాధ్యులు ఎవరు

**ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా ఉంది**

**ముందే పోలీసులు ఎందుకు రాలేదు**

**ప్రజల్లో ఇప్పుడు ఇదే చర్చ**



శ్రీకాకుళం,అమరావతి,**నవంబర్ 3ఆంధ్ర ప్రగతి**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఘటనలో నేరం నిర్వాహకు లపై తోసేసి చేతులు దులుపుకున్న యంత్రాంగం తీరు సరికాదు. సాధారణంగా జన సమూహాలు పోగయ్యేచోట ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుంది. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ చర్యలకి ఎన్నోసార్లు ఎంతోమంది ఇబ్బందులు పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక ఆలయాల్లో జరిగే విశేష క్రతువులప్పుడు పాలకుల ఆదేశాలతో అధికారులు తమ సిబ్బందిని సమాయత్తం చేయడం కనిపిస్తుంది. కనీ ఇక్కడ అలాంటిదేమీ జరగలేదు. అది ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే ఆలయం. కార్యక్రమం గురించి మాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. కాబట్టే ఈ ప్రమాదం జరిగిందని చేతులు దులుపుకోవడం ప్రజా సంరక్షణ పట్ల పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. తిరుపతి ఘటన మరువక ముందే తాజాగా శ్రీకాకుళం లోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో దారుణం జరిగింది. మృతులంతా మహిళలు, పిల్లలు, వృద్ధులు. నిర్వాహకుల అలసత్వం, ప్రభుత్వ వైఫల్యం ఈ ఘటనలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. 2 ఎకరాల సొంత భూమిలో హరిముకుంద్ పండా ఈ ఆలయాన్ని ప్రారంభించారు. 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.20 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించారు. ఈ ఏడాది మే నుండే ఇక్కడ దర్శనాలు మొదలయ్యాయి. ఇంత తక్కువ సమయంలోనే ఆలయానికి ఇంత జనం పోటెత్తడానికి కారణమేంటి? 2 నుండి 3 వేల లోపు భక్తులకి మాత్రమే అవకాశమున్న ఆలయానికి 15 వేలకి మించి జనాలు ఎలా వచ్చారన్నది ముఖ్యం. శనివారం కార్తీక ఏకదాశి పర్వదినాన వేంకటేశ్వరున్ని దర్శించుకుంటే మీకు?' అంటూ సోషల్‌మీడియాలో విపరీత ప్రచారం చేశారు. ఆలయ నిర్మాణం గురించి గతంలో అనేకసార్లు విశేషంగా ప్రస్తావించారు. దీంతో స్వల్ప కాలంలోనే ఈ ఆలయం చిన్న తిరుపతిగా ప్రసిద్ధిలోకి వచ్చింది. ఇప్పుడు 'పవిత్ర దినం' అన్న ముద్ర అదనంగా తోడైంది. ఫలితంగా చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు, పిల్లలు, వృద్ధులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఇంత విస్తృతంగా ప్రచారం చేసిన ఆలయ నిర్వాహకులు అందుకు తగిన స్థాయిలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయలేదు. కనీసం ప్రైవేటు వాలంటీర్లతో రక్షణ చర్యలు కూడా చేపట్టలేదు. చివరకు పోలీసులకు కూడా సమాచారం ఇవ్వలేదు. దీంతో తొక్కిసలాట జరిగి 9మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం దానంతట అదే వచ్చిపడింది కాదు. నిర్వాహకులు, యంత్రాంగ లోపం ప్రధానంగా కనిపిస్తున్నాయి. వేకువజాము నుండే భక్తుల తాకిడి ఎక్కువైంది. అప్పటివరకు సందడిసందడిగా ఉన్న ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా సంభవించిన అనుకోని ప్రమాదంతో భీకర ఆర్తనాదాలు చుట్టుముట్టాయి. ఏడుపులు, పెడబొబ్బలతో జనాలు పరుగులు పెట్టారు. అయినవారి ఆచూకి కానరాక, ఊపిరాడని ఆ గుంపులోనే తమవాళ్లని వెతుక్కున్నారు చాలామంది. ఏం జరిగిందో అర్థంకాని అయోమయంలో అరుస్తూ, ఏడుస్తూ బయటికి పరుగెత్తారు అనేకమంది. పూలసజ్జలు, ఆరతిపళ్లేలు, పూజాద్రవ్యాలు ఎక్కడపడితే అక్కడ చిందరవందరంగా పడిఉన్నాయి. రెప్పపాటు కాలంలో అంతా అయిపోయింది. అభంశుభం తెలియని అమాయకులు, పిల్లల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దీనికి ఎవరు సమాధానం చెబుతారన్నది కావాలి.

## ఇండియన్ కాన్సూల్ ప్రతినిధులతో నారాయణ భేటీ

దుబాయి,అమరావతి,**నవంబర్ 3ఆంధ్ర ప్రగతి** ఏపీ మంత్రి నారాయణ బృందం దుబాయిలో పర్యటిస్తోంది. తొలి రోజు దుబాయిలోని ఇండియన్ కాన్సుల్ ప్రతినిధులు బీజీ కృష్ణన్, సెలీనా శశికాంత్‌తో మంత్రి భేటీ అయ్యారు. ఏపీ అభివృద్ధిని వారికి వివరించారు. అనంతరం శోభా గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ విక్రమ్‌దత్తతో సమావేశయ్యారు. శోభా గ్రూప్ రియల్ ఎస్టేట్.. మౌలిక సదుపాయాల కల్పన రంగంలో ప్రసిద్ధి పొందిన

సంస్థ. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఈ గ్రూప్ ఆసక్తి కనబరిచిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత కాన్సుల్ జనరల్ సతీష్ శివన్‌తో కలిసి మంత్రి నారాయణ లంచ్ మీటింగ్‌లో పాల్గొన్నారు.

----------

## సాక్ష్యాలతోనే జోగి అరెస్ట్: కొల్లు రవీంద్ర



అమరావతి,అమరావతి,**నవంబర్ 3ఆంధ్ర ప్రగతి** కల్తీ మద్యం కేసులో జోగి రమేశ్‌ను పూర్తి సాక్ష్యాలతోనే పోలీసులు అరెస్టు చేశారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. అతనే నకిలీ మద్యం తయారు చేసి ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు కుట్ర పన్నారని మండిపడ్డారు. జోగి రమేశ్, జనార్ధనరావు మధ్య బంధం అందరికీ తెలిసిందేనన్నారు. ఆయన ఇంటికి జనార్ధనరావు వెళ్లిన సీసీటీవీ ఫుటేజ్ కూడా ఉందని వెల్లడించారు. దీనిపై వైకాపా నేతలు యాగీ చేస్తున్నారని మండిపడ్డారు. ఆధారాలు లేకుండా పోలీసులు ఎలా అరెస్ట్ చేస్తారని అన్నారు. పక్కా ఆధారాలు ఉన్నందునే అరెస్ట్ చేసి కేసు పెట్టారని అన్నారు. బీసీల గురించి మాట్లాడే అర్హత జోగి రమేశ్‌కు లేదన్నారు. ఉద్దేశపూర్వకంగా పోలీసుల్లో ఎవరైనా జోగికి అనుకూలంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిసి కార్డుతో సానుభూతి పొందే యత్నం తగదన్నారు.

--------------------

## త్వరలో ఆదరణ-3 పథకం అమలు

### వేయికోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడి

### బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత వెల్లడి



అమరావతి,అమరావతి,**నవంబర్ 3ఆంధ్ర ప్రగతి** త్వరలో ఆదరణ-3 పథకం అమలు చేయబోతున్నట్లు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత వెల్లడించారు. అలానే ఈ పథకానికి రూ. వెయ్యి కోట్లు వెచ్చించబోతున్నట్లు మంత్రి సవిత చెప్పారు.ఆదరణ-3 పథకం అమలుపై మంత్రి సవిత కీలక ప్రకటన చేశారు. విజయవాడలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఆదరణ-3 పథకం అమలుపై బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. నకిలీ మద్యం కేసుపై కూడా మంత్రి సవిత స్పందించారు. ఈ కేసుపై వైసీపీ సీబీఐ విచారణ కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 'బాబాయి గొడ్డలిపోటు'పై సీబీఐ దర్యాప్తును వైసీపీ ఎందుకు కోరట్లేదని ఆమె ప్రశ్నించారు. ఆదరణ-3 పథకం అమలు చేయాలని ఇప్పటికే కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో కులవృత్తిదారులకు అవసరమయ్యే అత్యాధునిక పరికరాలను ఎంపిక చేసుకునేందుకు ఈ పథకం ఉపయోగపడనుంది. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఆదరణ-2లో రాష్ట్రస్థాయిలో పరికరాలను ఎంపిక చేసి ఆ తర్వాత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అయితే ఆదరణ-3లో భాగంగా లబ్ధిదారులే తమకు కావాల్సిన పరికరాలను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించింది. ఆదరణ-2 సమయంలో 90శాతం రాయితీతో పరికరాలను అందజేస్తారు.. మిగిలిన 10శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుంది. ఆదరణ-3లో కూడా ఇదే విధానం ఉంచనున్నట్లు తెలుస్తోంది.

--------------------

# ప్రశ్నించినందుకే నా పై కేసు నమోదు చేశారు

### వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యాంకర్ శ్యామల



**కర్నూలు**అమరావతి,**నవంబర్ 3ఆంధ్ర ప్రగతి** చిన్నటేకూరు బస్సు ప్రమాదంపై కూటమి ప్రభుత్వ వైఫల్యాలను బయటపెట్టినందుకే తనపై కుట్రపూరితంగా కేసులు బనాయించారని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యాంకర్ శ్యామల మండిపడ్డారు.

కర్నూలు డిఎస్పి కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి సమక్షంలో మీడియా ముందు శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు.మద్యం తాగి డ్రైవింగ్ చేసిన డ్రైవర్ వల్ల బస్సు ప్రమాదం జరిగిందని చెప్పడమే నేరమా? హైవే వెంట బెల్ట్‌షాపులు నడపనివ్వడం ఎందుకని ప్రశ్నించడమే తప్పా?" అని ఆమె తీవ్రంగా ప్రశ్నించారు.ప్రభుత్వ వైఫల్యాలను బయటపెట్టిన ప్రతిసారి తప్పుడు కేసులు పెట్టి బెదిరించడం ఇప్పుడు కొత్త పద్ధతిగా మారిందని ఆమె ధ్వజమెత్తారు. ఎన్ని కేసులు పెట్టినా వెనక్కు తగ్గం. ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపం అని శ్యామల స్పష్టం చేశారు.బస్సు ప్రమాదంపై తన ఇంటికి పోలీసులు నోటీసులు అందించినప్పుడు 10 ప్రశ్నలతో కూడిన లేఖలు ఇచ్చారని, తన ట్వీట్లు డిలీట్ చేయాలని ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపారు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక నోటీసులు పంపడం ఈ ప్రభుత్వ బలహీనతకు నిదర్శనం అని వ్యాఖ్యానించారు.మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ధైర్యం, స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తాం. అబద్ధపు కేసులు పెట్టి ఆపలేరు అని ఆమె హెచ్చరించారు.

అంతకుముందు కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్ నేతృత్వంలో శ్యామలపై 14 పాయింట్ల ప్రశ్నలతో విచారణ జరిగింది.

# కన్నీళ్లు పెట్టుకున్న రోహిత్ శర్మ





భారత్ మహిళల జట్టు విశ్వవిజేతలుగా నిలిచిన వేళ యావత్ భారతావని భావోద్వేగానికి గురైంది. మైదానంలో ప్లేయర్లు, స్టేడియంలో అభిమానులతోపాటు టీవీలకు అతుక్కుపోయిన ప్రతీ ఒక్కరూ ఎమోషనల్ అయ్యారు. దశాబ్దాల నిరీక్షణకు తెరపడిందన్న ఆనందంలో అందరి కళ్లలో నీళ్లు తిరిగాయి. ఈ క్రమంలో మైదానంలో భారత ప్లేయర్లు సంబరాలు చేసుకుంటుండగా కెమెరాలు ఒక్కసారిగా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వైపునకు తిరిగాయి. భారత్ విశ్వవిజేతగా నిలవడంతో హిట్‌మ్యాన్ కూడా తన ఎమోషన్స్ కంట్రోల్ చేసుకోలేకపోయాడు.నవీ ముంబయి వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను లైవ్ చూసేందుకు రోహిత్ శర్మ హాజరయ్యాడు. మ్యాచ్ ఆసాంతం టీమ్ఇండియాను ప్రొత్సహిస్తూ మ్యాచ్‌ను ఉత్కంఠగా తిలకించాడు. ఇక మ్యాచ్‌ను భారత్ నెగ్గగానే రోహిత్ సంతోషంలో చప్పట్లు కొడుతూ విన్నింగ్ మూమెంట్‌కు ఎంజాయ్ చేశాడు. ఈ క్రమంలోనే రోహిత్ భావోద్వేగానికి గురయ్యాడు. ఎమోషన్స్ కంట్రోల్ చేసుకోలేక కళ్లలో నీళ్లు తిరిగాయి. దేవుడి థాంక్స్ చెబుతున్నట్లుగా పైకి చూస్తూ చప్పట్లు కొట్టాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.2023 పురుషుల వన్డే వరల్డ్ కప్‌లో టీమ్ఇండియా ఫైనల్ చేరింది. టోర్నీ ఆసాంతం రాణించిన భారత్ ఫైనల్‌లో దెబ్బతింది. ఆస్ట్రేలియాతో టైటిల్ ఫైట్‌లో ఓటమి పాలైంది. దీంతో రోహిత్, విరాట్ హార్ట్ బ్రేక్ అయ్యింది. దీన్ని త్రుటిలో తన లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ వన్డే వరల్డ్‌కప్ చేజారడంతో రోహిత్ మైదానంలోనే కన్నీళ్లు పెట్టుకున్నాడు. కాస్త అటుఇటుగా రెండేళ్ల తర్వాత ఇప్పుడు మహిళల జట్టు వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌కు చేరుకుంది. ఈసారి మహిళల జట్టు నెగ్గడంతో రోహిత్ ఎమోషనల్ అయ్యాడు. దీంతో ఫ్యాన్స్ 'రెండేళ్ల కిందట చేజారిన కప్పు, ఇప్పుడు మహిళలకు దక్కడంతో భావోద్వేగానికి గురవుతున్నాడు', 'భారత్ విజయాన్ని రోహిత్ సెలబ్రేట్ చేసుకుంటున్నాడు', 'రోహిత్ శర్మ కూడా వన్డే వరల్డ్ కప్ నెగ్గాలి', 'రోహిత్ నిజమైన జెంటిల్‌మెన్' అంటూ కామెంట్లు చేస్తున్నారు.

# గేమ్‌ఛేంజర్ దీప్తి శర్మ

భారత మహిళా క్రికెట్ జట్టు చిరకాల స్వప్నం సాకారమైంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ అద్భుత ప్రదర్శనతో భారత్ తొలిసారిగా మహిళల ప్రపంచకప్ కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఆదివారం నవీ ముంబయిలో జరిగిన ఫైనల్లో భారత్, దక్షిణాఫ్రికాను ఓడించి సరికొత్త చరిత్ర లిఖించింది. ఫైనల్‌లో ఆల్‌రౌండర్ ఆటతీరుతో రాణించిన దీప్తి శర్మ ఆటను ఎంత మెచ్చుకున్నా తక్కువే అవుతుంది. టోర్నీ మొత్తంలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. దీప్తి టోర్నమెంట్ మొత్తంలో 215 పరుగులు చేసి, 22 వికెట్లు పడగొట్టింది. ఈ అసాధారణ ప్రదర్శనకు గాను ఆమెకు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' పురస్కారం లభించింది. ఈ క్రమంలోనే ఆల్ రౌండర్ ప్రదర్శనతో దీప్తి కొన్ని అరుదైన రికార్డులను సొంతం చేసుకుంది. పురుషుల వరల్డ్ కప్‌లోనూ సాధ్యం కాని రికార్డును దీప్తి శర్మ సాధించి ప్రపంచ క్రికెట్ యవనికపై కొత్త చరిత్రను లిఖించింది.దీప్తి శర్మ పురుషులు, మహిళల ప్రపంచ కప్‌ల చరిత్రలో ఒకే ఎడిషన్‌లో 200కు పైగా పరుగులు, 20కిపైగా వికెట్లు సాధించిన మొట్టమొదటి క్రీడాకారిణిగా నిలిచింది. దీంతో ప్రపంచ క్రికెట్‌లో సరికొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. బౌలింగ్‌లో దీప్తి ప్రత్యర్థులను ఓ ఆటాడేసింది. కీలకమైన ఫైనల్‌లో దక్షిణాఫ్రికా బ్యాటింగ్ ఆర్డర్‌ను కూల్చింది. ఏకంగా 5/39 గణాంకాలతో అదరగొట్టింది.దీంతో ప్రపంచ




కప్ ఫైనల్లో ఐదు వికెట్లు తీసిన భారత తొలి మహిళగా రికార్డు సృష్టించింది. ఈ టోర్నమెంట్‌లో దీప్తి 22 వికెట్లు తీసి, ప్రపంచకప్ సింగిల్ ఎడిషన్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు కొట్టింది. ఈ క్రమంలోనే శుభాంగి కులకర్ణి, నీతూ డేవిడ్ (20 వికెట్లు) రికార్డును బద్దలు కొట్టింది. అలాగే, ఓవరాల్‌గా భారత తరపున ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన వారిలో జులన్ గోస్వామి (43) తర్వాత 36 వికెట్లతో రెండో స్థానంలో నిలిచింది.ఫైనల్‌లో భారత జట్టు విశ్వవిజేత కావడంలో దీప్తి శర్మ కీలక పాత్ర పోషించింది. ఫైనల్ మ్యాచ్‌లో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఒకవైపు స్కోర్‌బోర్డ్‌ను పరిగెట్టిస్తూ మరోవైపు భాగస్వామ్యాలను నిర్మిస్తూ తమ మైండ్‌తో గేమ్ ఆడింది. బ్యాటింగ్‌లో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు జట్టుకు అండగా నిలిచి, 58 పరుగులు చేసి స్కోరు బోర్డును పటిష్టం చేసింది. టోర్నీ మొత్తంలో 215 పరుగులు చేసింది. అందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా ఫైనల్లో ఒత్తిడిని తట్టుకొని ఆమె చేసిన 58 పరుగులు ఎంతో అమూల్యమైనవి.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టులో స్మృతి మంధాన (45), షఫాలీ వర్మ (87) శుభారంభం ఇచ్చారు. ఆ తర్వాత, దీప్తి శర్మ (58), రిచా ఘోష్ (34) మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్ 298/7 భారీ స్కోరు సాధించింది. అనంతరం 299 పరుగుల లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) అద్భుత సెంచరీతో పోరాడింది. సెమీఫైనల్లో 169 పరుగులు చేసిన వోల్వార్ట్, ఇక్కడ కూడా అదే ఫామ్‌ను కొనసాగించింది. అయితే, ఆమె సెంచరీ సాధించిన వెంటనే దీప్తి శర్మ తన 'గేమ్ ఛేంజింగ్' స్పెల్‌తో వోల్వార్ట్‌ను, ఆనర్ డెర్క్‌సెన్ (37)ను అవుట్ చేసింది. ఈ దెబ్బతో దక్షిణాఫ్రికా 246 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా, భారత జట్టు తమ క్రీడా చరిత్ర లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించి, తొలి మహిళల ప్రపంచ కప్ ట్రోఫీని గెలుచుకుంది. ఈ విజయంలో దీప్తి శర్మ ప్రదర్శన చిరస్మరణీయంగా నిలిచింది.

# సిక్సర్ల క్వీన్ రిచా ఘోష్..




మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 ఫైనల్లో అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. నవీ ముంబైలోని డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై భారత్ ఘన విజయం సాధించింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో రెండు సిక్సర్లు బాదడంతో భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిచా ఘోష్ అరుదైన ఘనత సాధించారు. ప్రపంచ కప్‌లో ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా రిచా ఘోష్ నిలిచింది. ఈ మ్యాచులో రిచా ఘోష్ 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సహాయంతో 34 పరుగులు చేసింది. ఆమె 2025 ప్రపంచ కప్‌లో 12 సిక్సర్లు కొట్టి చరిత్ర సృష్టించింది. వెస్టిండీస్ కు చెందిన డియాంద్రా డాటిన్, దక్షిణాఫ్రికాకు చెందిన లిజెల్ లీ లు కూడా ఒక వరల్డ్ కప్ ఎడిషన్‌లో 12 సిక్సర్లు కొట్టారు.టీమిండియా వికెట్ కీపర్ రిచా ఘోష్ మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్. రిచా 2025 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 12 సిక్సర్లు కొట్టి చరిత్ర సృష్టించింది.మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రెండవ బ్యాటర్ వెస్టిండీస్‌కు చెందిన డియాంద్రా డాటిన్. డాటిన్ 2013 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 12 సిక్సర్లు కొట్టింది.దక్షిణాఫ్రికాకు చెందిన లిజెల్ లీ మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్. లిజెల్ కూడా 2017 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 12 సిక్సర్లు కొట్టింది.మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన 4వ బ్యాటర్ భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్. హర్మన్‌ప్రీత్ 2017 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 11 సిక్సర్లు బాదింది.దక్షిణాఫ్రికా ఆల్ రౌండర్ నాడిన్ డి క్లార్క్ మహిళల ప్రపంచ కప్ ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన 5వ బ్యాటర్. నాడిన్ 2025 మహిళల వన్డే ప్రపంచ కప్‌లో 10 సిక్సర్లు కొట్టింది.వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 2 సిక్సర్లు కొట్టడం ద్వారా రిచా ఘోష్ మొత్తం 12 సిక్సర్లతో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ రికార్డును బద్దలు కొట్టింది. రిచా ఇప్పుడు ప్రపంచ కప్‌లో ఒక ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత బ్యాటర్ మాత్రమే కాదు, ప్రపంచంలోనే నెంబర్ వన్ గా డాటిన్, లిజెన్ లీలతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచింది. హర్మన్‌ప్రీత్ 2017 ప్రపంచ కప్‌లో ఈ రికార్డును నెలకొల్పింది. ఆ ప్రపంచ కప్‌లో హర్మన్ ప్రీత్ 11 సిక్సర్లు కొట్టింది. తాజా ఎడిషన్లో 12 సిక్సర్లతో వికెట్ కీపర్ రిచా ఘోష్ ఈ రికార్డు తిరగరాసింది.

# ఉమెన్ ఇండియా క్రికెటర్స్‌కు బీసీసీఐ భారీ నజరానా




మహిళ క్రికెట్ లో విశ్వ విజేతగా నిలిచిన క్రికెట్ టీమ్ కు రూ. 51 కోట్ల రూపాయలు ప్రైజ్ మనీ ఇవ్వబోతోంది. ఇంతటి మొత్తాన్ని పురుషుల జట్లకు కూడా ఇప్పటివరకూ బీసీసీఐ ఇవ్వలేదు. అటు, గత ఎడిషన్‌తో పోలిస్తే ఈసారి ఐసీసీ కూడా ప్రైజ్ మనీని దాదాపు మూడు రెట్లు పెంచింది. దీంతో మన మహిళా క్రికెటర్లు పండుగ చేసుకోబోతున్నారు. ఇదే కాదు, భారత మహిళల విజయానికి ఇంకా ఎన్నో సంస్థలు భారీగా క్యాష్ రివార్డులు అందించేందుకు ముందుకు వస్తున్నాయి.ఈ టోర్నీలో విజేత, రన్నరప్, ఇతర జట్ల కోసం మొత్తంగా ఐసీసీ 13.88 మిలియన్ డాలర్లు (రూ.123 కోట్లు) ప్రైజ్ మనీ పూల్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అంతకుముందు, వరల్డ్ కప్ టోర్నీతో పోలిస్తే ఇది 297 శాతం ఎక్కువ. ఇక విజేతకు ఇచ్చే ప్రైజ్ మనీ కూడా గతంతో పోలిస్తే 239 శాతం మేర పెరిగింది. 2023 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన పురుష జట్టుకు ఇచ్చిన ప్రైజ్ మనీ కంటే ఇది అధికం. ఇక ఐసీసీ మహిళల ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు చరిత్ర సృష్టించింది. శఫాలీ వర్మ అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్‌కు తొలి వరల్డ్‌కప్ టైటిల్ అందించింది. నాకౌట్ దశకు ముందు జట్టులోకి చివరి వేళ చేర్చబడిన శఫాలీ, ఫైనల్‌లో 87 పరుగులు సాధించి, తర్వాత కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పింది. ఆమెతో పాటు దీప్తి శర్మ కూడా అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చింది.ఫలితంగా భారత్ దీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న తొలి ప్రపంచకప్ ట్రోఫీని గెలుచుకుంది. లారా వోల్వార్డ్ శతకంతో పోరాడిన దక్షిణాఫ్రికా మరోసారి రన్నరప్‌గా ముగిసింది. భారత్ తొలి బ్యాటింగ్‌లో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. శతకం లేకుండా జట్టు సాధించిన మూడవ అతిపెద్ద స్కోరు ఇది. ఓపెనర్ స్మృతి మంధాన హిస్టరీ క్రియేట్ చేసింది. ఫైనల్‌లో చేసిన 45 పరుగులతో మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. ఒక వరల్డ్ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించింది. ఆమె ఈ సీజన్‌లో 434 పరుగులు చేసింది. ఇంతకుముందు ఈ రికార్డు లెజెండరీ బ్యాటర్ మిథాలీ రాజ్ పేరిట ఉండేది. 2017 ఎడిషన్‌లో మిథాలీ 409 పరుగులు చేసింది.

# ఈ కల కోసం 20 ఏళ్లు ఎదురుచూశా..

## • విజయంపై మిథాలీ రాజ్ ఎమోషనల్ పోస్ట్

భారత మహిళా క్రికెట్ జట్టు తొలిసారిగా ఐసీసీ ప్రపంచకప్ టైటిల్‌ను గెలుచుకోగానే, రెండు దశాబ్దాలుగా ఆ కలను మోసిన దిగ్గజ క్రీడాకారిణి, మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ భావోద్వేగానికి లోనయ్యారు. ఆదివారం నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన థ్రిల్లింగ్ ఫైనల్‌లో భారత్ 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి విశ్వ విజేతగా నిలిచింది. 2005, 2017లో భారత్‌ను రెండు ప్రపంచకప్ ఫైనల్స్‌కు నడిపించిన మిథాలీకి, ఈ విజయం ఆమె జీవితకాలపు స్వప్నం నెరవేరిన మధుర క్షణం. రెండు దశాబ్దాలకు పైగా భారత మహిళా క్రికెట్‌కు సేవ చేసిన దిగ్గజ బ్యాటర్ మిథాలీ రాజ్, జట్టు ప్రపంచకప్ గెలిచిన వెంటనే తన భావోద్వేగాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "వరల్డ్ ఛాంపియన్.. భారత మహిళల జట్టు ఆ ప్రపంచకప్ ట్రోఫీని ఎత్తుకోవడం చూడాలని నేను రెండు దశాబ్దాలకు పైగా ఈ కల చూశాను. నేడు ఆ కల ఎట్టకేలకు నిజమైంది" అని మిథాలీ %శ%లో పోస్ట్ చేశారు. "2005లో గుండె పగిలిన బాధ నుంచి 2017లో పోరాటం వరకు.. ప్రతి కన్నీరు, ప్రతి త్యాగం, ఇక్కడ మనం ఉన్నామని నమ్మి బ్యాట్ పట్టిన ప్రతి యువతి.. ఇవన్నీ ఈ క్షణానికి దారితీశాయి. మీరు కేవలం ఒక ట్రోఫీని గెలవలేదు, భారత మహిళల క్రికెట్ కోసం కొట్టుకున్న ప్రతి హృదయాన్ని మీరు గెలిచారు. జై హింద్" అని మిథాలీ




ముగించారు. మిథాలీ రాజ్ పోరాట పటిమ, మహిళా క్రికెట్‌కు ఆమె చేసిన అసాధారణ కృషిని హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని జట్టు గుర్తించింది. విజయోత్సవ ర్యాలీ సమయంలో హర్మన్‌ప్రీత్ కౌర్ జట్టు సభ్యులు ప్రపంచకప్ ట్రోఫీని మిథాలీ రాజ్ చేతికి అందించారు. తమ విజయం ఆమె కృషికి దక్కిన ఫలితమేనని ఆటగాళ్లు కీర్తించారు. ఈ చారిత్రక విజయం తర్వాత మిథాలీ మీడియాతో మాట్లాడుతూ.. "భారత్ ఎట్టకేలకు ప్రపంచకప్ గెలవడం పట్ల నేను చాలా సంతోషంగా, భావోద్వేగంగా ఉన్నాను. ఇది సంవత్సరాలుగా మేమంతా ఎదురుచూస్తున్న విషయం చివరకు మేము దానిని చూశాం" అని అన్నారు. భారత జట్టు అమోల్ మజుందార్ కోచ్‌గా, హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా గ్రూప్ దశలో మూడు వరుస ఓటముల నుంచి పుంజుకుని చరిత్ర సృష్టించడం విశేషం. ఫైనల్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసి 298/7 పరుగులు చేసింది. షఫాలీ వర్మ (87), దీప్తి శర్మ (58) కీలక ఇన్నింగ్స్‌లు ఆడగా, స్మృతి మంధాన, రిచా ఘోష్ కూడా పటిష్టమైన సహకారాన్ని అందించారు. అనంతరం దీప్తి శర్మ బంతితో అద్భుత ప్రదర్శన చేస్తూ 5/39 వికెట్లు తీసి సౌతాఫ్రికాను ఆలౌట్ చేసింది. రెండు దశాబ్దాలకు పైగా మిథాలీ, మిలియన్ల మంది అభిమానులు చూసిన కల ఈ విజయం ద్వారా పూర్తయింది.

# ప్రపంచ కప్‌లో కడప బిడ్డ!



భారత మహిళా జట్టు.. ఒకానొక దశలో సెమీస్‌లోకి అడుగుపెట్టడమే కష్టంగా మారింది. వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోకుండా బలమైన ప్రత్యర్థి ఆసీస్‌నే బోల్తా కొట్టించారు. అదీనూ 339 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి! ఎట్టకేలకు ఫైనల్‌లో అడుగుపెట్టారు. ఓ వైపు వర్షం అంతరాయం.. మరో వైపు ప్రపంచ్ కప్ ముద్దాడాలనే ఆశయం. ఈ రెండింట్లో టీమిండియా ఆశయమే గెలిచింది. 47 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర దింపుతూ తొలిసారి వన్డే ప్రపంచ కప్ ట్రోఎని ముద్దాడింది. ఆదివారం నవీ ముంబై వేదికగా సౌతాఫ్రికాపై 52 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది.ప్రపంచ కప్ గెలవడంలో ప్రతి ఒక్క ప్లేయర్ కీలక పాత్ర పోషించారు. ఇందులో మన తెలుగు బిడ్డ నల్లపురెడ్డి శ్రీ చరణి కూడా భాగమైంది. ఇదే ఆమెకు తొలి ప్రపంచ కప్. అరంగేట్రంలోనే అద్భుతం చేసింది. 9 మ్యాచుల్లో 14 వికెట్లు పడగొట్టి టాప్ 5 బౌలర్లలో నిలిచింది. ప్రత్యర్థికి పరుగులివ్వకుండా కట్టడి చేయడమే శ్రీ చరణి ప్రత్యేకత. ఫైనల్ మ్యాచ్‌లో ఒకానొక దశలో స్టార్ స్పిన్నర్ దీప్తి శర్మ కూడా చేతులెత్తేసింది. కానీ శ్రీ చరణి అంత ఒత్తిడిలోనూ డాట్స్ బాల్స్ వేస్తూ ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచింది.

# ముగ్గురు భామలతో నాగ్ రొమాన్స్



టాలీవుడ్ మన్మథుడు అక్కినేని నాగార్జున సోలో హీరోగా సినిమా వచ్చి చాలా కాలమవుతుంది. ఆయన్నుంచి ఆఖరిగా వచ్చిన సినిమా నా సామిరంగ. 99వ సినిమాగా వచ్చిన నా సామిరంగ మంచి హిట్ అవడంతో అక్కినేని ఫ్యాన్స్ కు నాగ్ 100వ సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. ల్యాండ్ మార్క్ మూవీని చాలా భారీగా ప్లాన్ చేయాలని నాగ్ కూడా చాలానే ప్రయత్నాలు చేశారు. కుబేర, కూలితో మంచి సక్సెస్‌లు.. అందులో భాగంగానే ఎంతో మంది డైరెక్టర్లు చెప్పిన కథలను విన్నారు. కానీ నాగ్ ను మెప్పించే కథలు రాకపోవడంతో ఆయన వేరే దారిలోకి వెళ్లి ఇతర హీరోలు నటించే సినిమాల్లో కీలక పాత్రల్లో కనిపించారు. అలా చేసిన సినిమాలే కుబేర, కూలీ. ఈ రెండు సినిమాలతో నటుడిగా మంచి సక్సెస్ అందుకున్న నాగ్ రీసెంట్ గానే తన 100వ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లారు. తమిళ డైరెక్టర్ తో నాగ్100వ సినిమా ఎంతో మంది డైరెక్టర్ల కథలను విన్న నాగార్జునకు తమిళ డైరెక్టర్ రా కార్తీక్ చెప్పిన కథ నచ్చడంతో వెంటనే ఆయనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లగా, ఈ మూవీ పవర్ ప్యాక్డ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఉండబోతుందని నాగ్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. ఇదిలా ఉంటే ఇప్పుడీ సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తోంది. మెయిన్ హీరోయిన్ గా టబు  కింగ్100 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగ్ సరసన ముగ్గురు హీరోయిన్లు నటించనున్నారని తెలుస్తోంది. అందులో సీనియర్ హీరోయిన్ టబు కీలక పాత్రలో నటిస్తుండగా, రీసెంట్ గా సుస్మితా భట్ మరో హీరోయిన్ గా ఎంపికైనట్టు సమాచారం. మూడో హీరోయిన్ గా ఓ ప్రముఖ హీరోయిన్ ను ఫిక్స్ చేయడానికి మేకర్స్ డిస్కషన్స్ చేస్తున్నారని, రీసెంట్ గానే ఈ మూవీకి సంబంధించిన ఓ చిన్న షెడ్యూల్ కూడా పూర్తైనట్టు తెలుస్తోంది. మరి ముగ్గురు భామలతో నాగ్ ఈసారి ఏ మేరకు మెప్పిస్తారో చూడాలి.



# కియారా చెప్పేసింది కాస్కోండిక!

అలనాటి అందాల బాలీవుడ్ తార మీనా కుమారి బయోపిక్ కి రంగం సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. సిద్దార్ద్ పి. మల్హోత్రా ఈ సినిమా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం స్టోరీ సహా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి. అన్ని పనులు పూర్తి చేసి ఈ ఏడాదిలోనే పట్టాలెక్కించడానికి రెడీ అవుతున్నారు. అయితే మీనా కుమారి పాత్రలో బాలీవుడ్ నుంచి ఏ నటి రంగంలోకి దిగుతుంది? అన్నది ఇంత వరకూ సరైన స్పష్టత లేదు. తొలుత కృతి సనన్ పేరు తెరపైకి వచ్చింది. అటుపై కియారా అద్వాణీ వెలుగులోకి వచ్చింది. కానీ అధికారికంగా ఎలాంటి కన్ఫర్మేషన్ లేకపోవడంతో నటి ఎవరు? అన్నది క్లారిటీ లేకుండా పోయింది. అటు మేకర్స్ గానీ..ఇటు నటీమణులు గానీ ఎవరూ స్పందించలేదు. తాజాగా ఈ ప్రచారంపై కియారా పూర్తి క్లారిటీ ఇచ్చేసింది. మీనా కుమారి పాత్రలో తానే నటిస్తున్నట్లు అధికారికంగా వెల్లడించింది. కమల్ ఔర్ మీనా టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇందులో మీనా కుమారి భర్త కమల్ పాత్ర ఏ నటుడు పోషిస్తారు? అన్నది ఆసక్తికరం. ఇంత వరకూ ఆ పాత్రకు సంబంధించి ఎంపిక కూడా పూర్తి కాలేదు. ఆమె జీవితం తెరిచిన పుస్తకం: కొంత మంది యువ నటుల పేర్లు పరిశీలిస్తున్నారు. ఈ పని మనిహా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి.అయితే ఈ సినిమా మాత్రం వచ్చే ఏడాది ఆరంభంలోనే ప్రారంభించాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ లోగా మిగతా పనులు కూడా పూర్తి చేయనున్నారు. ఒక్కసారి మీనా జీవితంలోకి వెళ్తే... బాలీవుడ్లో ట్రాజెడీ క్వీన్ మీనా కుమారి కి పేరు గాంచారు. వృత్తి, వ్యక్తిగత జీవితం తెరిచిన పుస్తకం లాంటింది. నటిగా ఎన్నో క్లాసిక్ హిట్స్ తో తనకంటూ బాలీవుడ్ చరిత్రలో కొన్ని పేజీలు రాసిపెట్టారు. జీవితాన్ని చిన్నాభిన్నం చేసిన కారణాలు: సాహిబ్ బివి ఔర్ గులాం–, –దిల్ ఏక్ మందిర్–, –ఫూల్ ఔర్ పత్తర్–, –పకీజా లాంటి చిత్రాలో అప్పట్లో మీనా కుమారి ఓ సంచలనం. సినిమాలు చేస్తున్నంత కాలం మీనా కుమారి బాలీవుడ్ లో ఓ మెరుపు. అలాగే ఆమె వ్యక్తిగత జీవితం ఎంతో విషాధకరమైంది. ప్రేమ, నిరాశ, మద్యపానం అనే అంశాలు మీనా కుమారి జీవితాన్ని చిన్నాభిన్నం చేసాయి. వృత్తి గత జీవితంలో ఎంత గొప్ప సక్సెస్ సాధించిందో వ్యక్తిగత జీవితంలో అంతకంతకు కోల్పోయింది.

# లక్ష మందితో  గ్రాండ్ ఈవెంట్!

## నవంబర్ 15న ఎస్ఎస్ఎంబి 29ఫస్ట్ లుక్ టీజర్ ,టైటిల్






ప్రస్తుతం దేశం మొత్తం చూపు దర్శక ధీరుడు రాజమౌళి ఇచ్చే అప్డేట్ పైనే ఉంది. రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుని హీరోగా పెట్టి పాన్ వరల్డ్ లో ఓ సినిమా చేస్తున్న సంగతి మనకు తెలిసిందే. అయితే ఈ సినిమా అనౌన్స్ చేసి ఇన్ని రోజులైనా కూడా దీని నుంచి టైటిల్ కానీ హీరో ఫస్ట్ లుక్ కానీ అధికారికంగా రాలేదు.దాంతో మహేష్ బాబు అభిమానులు కాస్త నిరాశలో ఉన్న ఈ సమయంలో రాజమౌళి మహేష్ బాబు అభిమానుల్లో కొత్త జోష్ నింపబోతున్నారు. నవంబర్ 15న ఎస్ఎస్ఎంబి 29కి సంబంధించి ఫస్ట్ లుక్ టీజర్ తో పాటు టైటిల్ కూడా అనౌన్స్ చేయబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే చిత్ర యూనిట్ రామోజీ ఫిలిం సిటీ లో ఈవెంట్ కి సంబంధించి సన్నాహాలు చేస్తున్నట్టు కూడా తెలుస్తోంది.  ఫస్ట్ లుక్ టీజర్ లాంచ్ హైదరాబాదులో జరుగుతుందని, అలాగే అది జియో హాట్ స్టార్ లో లైవ్ స్ట్రీమింగ్ అవుతుందని కూడా వార్తలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే ఎస్ఎస్ఎంబి 29 మూవీకి సంబంధించిన గ్రాండ్ ఈవెంట్ ని రామోజీ ఫిలిం సిటీ లో చేయబోతున్నారట. ఈ ఎస్ఎస్ఎంబి 29 ఈవెంట్ కి దాదాపు లక్ష మంది హాజరు కావాలని ఓ పెద్ద ప్లాన్ చేస్తున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో ఒక రూమర్ వినిపిస్తోంది. రామోజీ ఫిలిం సిటీ లో ఈ గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్ సందడి ఇప్పటికే నెలకొన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి.. అలాగే జియో హాట్ స్టార్ లో లైవ్ స్ట్రీమింగ్ ద్వారా అక్కడున్న ప్రేక్షకులకు అందుబాటులోకి రానున్నట్టు తెలుస్తోంది.  ఈ మధ్యకాలంలో హై ప్రొఫైల్ ఫిల్మ్ ఈవెంట్ల కోసం డిజిటల్ ఫ్లాట్ ఫారంలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అలా ఈ ఈవెంట్ కోసం కూడా రాజమౌళి డిజిటల్ ప్లాట్ఫారం ని ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ఈవెంట్ ని ప్రత్యక్షంగా వీక్షించే వారితో పాటు ఆన్లైన్ వీక్షకుల్ని కూడా ఆకర్షించడం కోసం ఈ ఏర్పాట్లన్నీ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇలా డిజిటల్ వేదిక ద్వారా లైవ్ స్ట్రీమింగ్ చేయడంతో పాటు ఇలాంటి ఒక పెద్ద ఈవెంట్ ని పెడితే ఈ సినిమా ప్రేక్షకుల్లోకి బలంగా వెళ్తుంది అనే ఉద్దేశంతోనే రాజమౌళి ఈ ప్లాన్ చేసినట్టు సమాచారం.అలాగే ఈ ఈవెంట్లో హాలీవుడ్ డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ చేతుల మీదుగా ఈ సినిమా టైటిల్ లాంచ్ ఉంటుంది అనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఇక ఈ ఈవెంట్ లో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, రాజమౌళి, పృథ్వీరాజ్ సుకుమారన్ లతో పాటు చిత్ర యూనిట్ అందరూ హాజరవుతారని సమాచారం.

# శివగామిని కొత్త అవతార్‌కి మార్చిన వర్మ...!

రామ్ గోపాల్ వర్మ నుంచి సినిమా వస్తుందంటే ఒకప్పుడు ఉన్నంత ఉత్సాహం, ఆసక్తి ఇప్పుడు లేదు అని చెప్పక తప్పదు. ఆయన సినిమాల మేకింగ్ పై ఆసక్తి తగ్గించడం వల్లే ప్రేక్షకులు ఆయన సినిమాల పట్ల ఆసక్తి తగ్గించారు అనేది చాలా మంది అభిప్రాయం. వర్మ శ్రద్ధ పెట్టి సినిమాలు తీస్తే ఇప్పటికీ అద్భుతాలను ఆవిష్కరిస్తాడు అంటూ ఆయన అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు. కానీ వర్మ ప్రతి సినిమాను సరదాగా ప్రకటిస్తున్నాడు, సీరియస్‌నెస్ లేకుండా రూపొందిస్తున్నాడు, లైట్ మోడ్ అన్నట్లుగా విడుదల చేస్తున్నాడు. దాంతో సినిమాలన్నీ కూడా ఇలా వచ్చి అలా వెళ్లి పోతున్నాయి. ఆయన మార్క్ ఎక్కడ కూడా కనిపించలేదు. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ చేస్తున్న సినిమా ఏంటి అంటే చాలా తక్కువ మంది మాత్రమే చెప్పగలరు. చాలా మంది వర్మ మళ్లీ ఒక సినిమా తీస్తున్నాడా అన్నట్లుగానే మాట్లాడుతారు. వర్మ ఇప్పుడు పోలీస్ స్టేషన్ మే భూత్ సినిమాను రూపొందిస్తున్న విషయం తెల్సిందే. రామ్ గోపాల్ వర్మ కొత్త సినిమా... సాధారణంగా వర్మ ప్రతి సినిమాను కొన్ని నెలల గ్యాప్‌లోనే పూర్తి చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ రామ్ గోపాల్ వర్మ తాజా చిత్రం పోలీస్ స్టేషన్ మే భూత్ సినిమాకు ఎక్కువ సమయం తీసుకుంటున్నాడు. మనోజ్ బాజ్‌పాయి, జెనీలియా ముఖ్య పాత్రల్లో ఈ సినిమాను వర్మ ప్రకటించిన విషయం తెల్సిందే. సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి ఏదో ఒక అప్‌డేట్‌ను వర్మ ఇచ్చి వార్తల్లో ఉంచే ప్రయత్నం చేస్తున్నాడు. కానీ జనాలు మాత్రం ఈ సినిమా సైతం వర్మ నుంచి వచ్చిన గత చిత్రాల మాదిరిగానే పేలవంగా ఉంటుందని భావిస్తున్నారు. అందుకే ఈ సినిమాను పెద్దగా పట్టించుకోవడం లేదు. కానీ కొందరు మాత్రం ఈ సినిమాలో మ్యాటర్ ఉంటుంది అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ రమ్యకృష్ణ కీలక పాత్రలో కనిపించబోతుందని వర్మ స్వయంగా ప్రకటించాడు.





# వందేళ్ల తర్వాత చూద్దాం...

## అభిమాని ప్రపోజల్‌కు రష్మిక ఫన్నీ రిప్లయ్

సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుగ్గా ఉండే ప్రముఖ నటి రష్మిక మందన్న, సోమవారం ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ముచ్చటించారు. 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో భాగంగా ఫ్యాన్స్ అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా, ఆసక్తికరంగా సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు ఆమె ఇచ్చిన జవాబు ఇప్పుడు వైరల్‌గా మారింది."కాస్త తొందరగానే అడిగేస్తున్నా.. రాబోయే 400-500 ఏళ్ల పాటు నా వాలెంటైన్‌గా ఉంటారా?" అని ఓ నెటిజన్ రష్మికను ప్రశ్నించాడు. ఈ ఊహించని ప్రపోజల్‌కు రష్మిక అంతే చమత్కారంగా స్పందించారు. "ఈ 100 సంవత్సరాల తర్వాత కూడా మనం ఇదే జన్మలో బతికి ఉంటే.. అప్పుడు తప్పకుండా ఉందాం" అంటూ నవ్వుతూ, హృదయం ఎమోజీని జోడించి సమాధానమిచ్చారు.

ఇదే సెషన్‌లో తన తదుపరి చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' షూటింగ్ అనుభవాల గురించి కూడా పంచుకున్నారు. "ఇతర సినిమాలతో పోలిస్తే 'ది గర్ల్‌ఫ్రెండ్' షూటింగ్ అనుభవం ఎలా ఉంది?" అని మరో నెటిజన్ అడగ్గా, ఆ సినిమా తనను మానసికంగా చాలా అలసిపోయేలా చేసిందని రష్మిక వెల్లడించారు. "సాధారణంగా మనం మర్చిపోవాలనుకునే ఎన్నో లోతైన, నిజమైన భావోద్వేగాలను ఈ సినిమా కోసం మళ్లీ గుర్తుచేసుకోవాల్సి వచ్చింది. ఆ అనుభవాలను మళ్లీ జీవించడం నాకు చాలా కష్టంగా అనిపించింది" అని ఎమోషనల్ అయ్యారు. ఈ విషయం గురించి దర్శకుడు రాహుల్ రవీంద్రన్‌ను అడిగితే చెబుతారని కూడా ఆమె పేర్కొన్నారు.

రాహుల్ రవీంద్రన్ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రానికి హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా నవంబర్ 7న థియేటర్లలోకి వచ్చే అవకాశం ఉంది.